



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 217 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 28 మార్చి 2024 పేజీలు : 12 వెల: 2/-


# దుష్టచతుష్టాన్ని ఓడించేందుకు అర్జునుడు సిద్ధం



- ప్రారంభమైన సీఎం జగన్ ఎన్నికల ప్రచారం
- మేమంతా సిద్ధం పేరిట బస్సు యాత్ర
- ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు
- ప్రొద్దుటూరులో సిద్ధం సభ



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** 58 నెలల తన పాలనలో ప్రతి రంగంలోనూ మార్పులు తీసుకొచ్చామని సీఎం జగన్ అన్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కడప జిల్లా ప్రజలను తనను బిడ్డలా చూసుకున్నారని తెలిపారు. పేద ప్రజలకు రూ. 2 లక్షల 70 వేల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో పంచామని తెలిపారు. 2024 ఎన్నికలకు తామంతా సిద్ధంగా ఉన్నామని జగన్ పేర్కొన్నారు. పేదల భవిష్యత్తును మార్చేందుకు తాను ప్రయత్నం చేస్తుంటే దుష్టచతుష్టం అడ్డుపడుతోందని మండిపడ్డారు. దుష్టచతుష్టాన్ని ఓడించేందుకు అర్జునుడు సిద్ధంగా ఉన్నాడని జగన్ హెచ్చరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి

2లో..







## ఇంటింటి ప్రచారంపై త్వరలో నిర్ణయం

- సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదులు సకాలంలో పరిష్కారం : సిఇఒ ఎంకె మీనా




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** :ఇంటింటి ప్రచారానికి ముందస్తు అనుమతి తీసుకోవాలనే నిబంధన అమలు విషయంలో పలు రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాన్ని పరిశీలించడంతోపాటు ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు. ఇంటింటి ప్రచారానికి అనుమతులు జారీ చేసే అంశంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. సచివాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో సిఇఒ ఎంకె మీనా బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజకీయ పార్టీలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఇంటింటి ప్రచారానికి అనుమతుల నిబంధన అమలు సాధ్యం కాదని అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో తమ అభ్యంతరాలను సిఇఒకు

వివరాలు 2లో..



## గన్నవరంలో "నిజం గెలవాలి" యాత్ర

- భువనేశ్వరికి సతీసమేతంగా ఘనస్వాగతం పలికిన యార్లగడ్డ వెంకట్రావు

2లో



## పురందేశ్వరి ఇంట్లో కూటమి నేతల భేటీ

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** టిడిపిజనసేనాబిజెపి కూటమి నేతలు బుధవారం సమావేశమయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి నివాసంలో బుధవారం ఈ భేటీ జరిగింది. టిడిపి రాష్ట్ర

వివరాలు 2లో..

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చర్యలు తీసుకోవాలి

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** :రాష్ట్రంలో వేసవి, విద్యార్థులకు పరీక్షల సమయం దృష్ట్యా ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. విద్యుత్ సరఫరా పరిస్థితులపై ఇంధనశాఖ అధికారులతో సచివాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. మంచినీటి సరఫరా పథకాలకు ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం

వివరాలు 2లో..



## జనసేన పెండింగ్ స్థానాలపై పవన్ కల్యాణ్ కసరత్తు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** తెదేపా-భాజపాతో పొత్తులో భాగంగా జనసేన పోటీ చేయబోతున్న 21 శాసనసభ స్థానాలకు సంబంధించి ఇప్పటి వరకు 18 మంది అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ, విశాఖ దక్షిణ నియోజకవర్గాలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు కొనసాగుతోంది. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయా నియోజకవర్గాల నేతలతో పవన్ కల్యాణ్ సమావేశమై చర్చించారు. మచిలీపట్నం పార్లమెంట్ స్థానాన్ని పెండింగ్‌లో ఉంచిన జనసేనాని.. స్థానిక ఎంపీ బాలశౌరితో భేటీ అయ్యారు. విజయవాడ పశ్చిమ సీటు కోసం పోతిన మహేశ్ పవన్‌ను కలిశారు. మరో రెండ్రోజుల్లో అభ్యర్థులను ఫైనల్ చేసేందుకు కసరత్తు చేస్తునట్టు సమాచారం. మార్చి 30న పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ సీట్లు కేటాయించిన విషయం తెలిసిందే.

# 'సీమ'కు గోదావరి జలాలు

- పవర్‌లూములు, చేనేత కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- రాబోయే ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు
- 50 ఏళ్లు నిండిన బిసిలకు పింఛన్
- 'ప్రజాగళం' సభల్లో చంద్రబాబు



**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** 'రాయలసీమకు కృష్ణా జలాలు తీసుకురావాలని టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టి.రామారావు సంకల్పించారు. టిడిపి హయాంలో హంద్రీనీవా, గాలేర్నునగరి, తెలుగంగను తీసుకొచ్చాం. మళ్లీ అధికారంలోకొస్తే సీమకు గోదావరి జలాలు రప్పిస్తాం' అని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పవర్‌లూములు, చేనేత కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ఇస్తామని, నగరిలో టెక్స్‌టైల్ పార్కు పెట్టి చేనేతలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ఉపాధి దొరికేంత వరకూ నెలకు రూ.3 వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. 50 ఏళ్లు నిండిన బిసిలకు పింఛను ఇస్తామని హామీ ఇచ్చారు. 'ప్రజాగళం' తొలిసభను చిత్తూరు జిల్లా పలమనేరులో బుధవారం ఆయన ప్రారంభించారు. నగరిలోనూ, అన్నమయ్య జిల్లా మదనపల్లిలోనూ ఈ సభలు జరిగాయి. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అన్నదాత పథకం ద్వారా రైతుల ఖాతాల్లో ఏటా రూ.20 వేలు జమ చేస్తామని, డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీలు ఇస్తామని, పెండింగ్‌లో ఉన్న తాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నేతం షుగర్ ఫ్యాక్టరీ ఇవ్వాల్సిన బకాయిలను వడ్డీతో సహా రైతులకు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. 'దీపం' పథకం కింద ఏడాదికి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ

వివరాలు 2లో..

# దుష్టచతుష్టాన్ని ఓడించేందుకు అర్జునుడు సిద్ధం





(మొదటి పేజీ నుంచి)

ఓటు వేయాలని సీఎం జగన్ పిలుపునిచ్చారు. అబద్ధాలు, మోసాలు, కుట్రలు చేసే వారే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులని జగన్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలను 45 ఏళ్లుగా చంద్రబాబు మోసం చేస్తూనే ఉన్నారని జగన్ విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే చంద్రబాబుకు మేనిఫెస్టో గుర్తుకువస్తుందని, ఆ తర్వాత అది చెత్త బుట్టకేపరిమితమవుతుందని సీఎం జగన్ ఎద్దేవా చేశారు. వైఎస్ వివేకానందారెడ్డిని హత్య చేసిందే ఎవరో అందరికి తెలుసున్నారు. హంతుకుడికి తన ఇద్దరి చెల్లెమ్మలు మద్దతు ఇస్తున్నారని సీఎం జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

**డ్రగ్స్ కంటైనర్ వ్యవహారంపై ..**

ఇటీవల విశాఖలో కలకలం రేపిన డ్రగ్స్ కంటైనర్ వ్యవహారంపై తొలిసారిగా స్పందించారు . 'చంద్రబాబు వదిన గారి చుట్టం తన కంపెనీకి బ్రెజిల్ నుంచి డ్రైడ్ ఈస్ట్ పేరుతో డ్రగ్స్ ను పెద్దమొత్తంలో దిగుమతి చేస్తుంటే సీబీఐ వాళ్లు దాడి చేశారు. ఈ రెయిడ్ జరిగిందని తెలియగానే ఎల్లో బ్రదర్స్ అందరూ ఉలిక్కిపడ్డారు. దొరికింది వాళ్ల బ్రదరే అయినా, అతడు దొరికిపోయాడు కాబట్టి అతడిని మన (వైసీపీ) వాడు అని దుష్ప్రచారం చేస్తున్నారు. తీరా చూస్తే వారు ఎవరయ్యా అంటే%ౖౌ% సాక్షాత్తు మన రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, చంద్రబాబు వదిన గారి కొడుకు, వియ్యంకుడు ఆ కంపెనీలో గతంలో డైరెక్టర్లు, భాగస్వాములు. బాబు అక్కడ నిలబెట్టిన ఎంపీ అభ్యర్థులకు ఇంకా బాగా దగ్గరి బంధుత్వం ఉంది . నేరమంటూ జరిగితే చేసింది వారు%ౖౌ% కానీ తోసింది మన మీద. నేరం ఎక్కడైనా జరగనివ్వండి, ఎక్కడ ఏం జరిగినా మన మీద బురద చల్లడానికి ఒక చంద్రబాబు, ఒక దత్తపుత్రుడు వెంటనే రెడీ అయిపోతారు . వీళ్లందరూ ఓ ఎల్లో బ్యాచ్ గా తయారై నేరాన్ని మనకు ఆపాదిస్తారు. గత 45 ఏళ్లుగా చంద్రబాబు నడిపిస్తున్న క్షుద్ర రాజకీయాలను చూస్తూనే ఉన్నాం. దొరకని వాళ్లంతా టీడీపీ వాళ్లు%ౖౌ% దొరికితే మాత్రం వైసీపీ వాళ్లు అంటారు. బతికున్నప్పుడు వివేకా గారిని శత్రువులా చూశారు. చనిపోయాక మాత్రం శవరాజకీయాలు, కుట్రలు చేస్తున్నారు. బతికున్న ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి చంపేస్తారు. చనిపోయాక వీళ్లే ఎన్టీఆర్ శవాన్ని లాక్కుని, విగ్రహాలు ఊరూరా పెట్టి, దండలు వేసి దణ్ణాలు పెడుతున్నారు. వీళ్ల నైతిక విలువలు ఎంత దయనీయంగా ఉన్నాయో చూడండి అని అన్నారు. మీ అందరి ప్రేమానురాగాల మధ్య నిల్చొని అడుగుతున్నా. ప్రజల మద్దతు లేని చంద్రబాబు చేస్తున్న నీచ రాజకీయం చేసినా.. నేను మాత్రం ప్రజల పక్షం ఉంటా అని గర్వంగా చెబుతున్నా.నాపై బురద జల్లుతూ రాజకీయం చేస్తున్నారు. అబద్ధాలు చెప్పేవారు, కుట్రలు చేసేవాళ్లు మనకు శత్రవులుగా ఉన్నారు. అందరూ కలిసి జగన్‌పై యుద్ధానికి వస్తున్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ నా పై యుద్ధానికి కలిసి కట్టుగా వస్తున్నారు. ఇది చాలదన్నట్లు నా ఇద్దరు చెల్లెల్ని తీసుకొస్తున్నారు. వీళ్ల విలువలు లేని రాజకీయం ఎవరికి స్ఫూర్తి. నేను ఎప్పుడూ తప్పు చేయలేదు. నేను ధర్మాన్ని, న్యాయాన్ని నమ్ముకున్నా. నాకు ప్రజల అండగా, దేవుడి దయ ఉన్నాయి అని జగన్ పేర్కొన్నారు

**వైఎస్సార్ ఘాట్ వద్ద ఘన నివాళి**

ఈ ఉదయం కడప జిల్లా ఇడుపులపాయ చేరుకున్న సీఎం జగన్ తన తండ్రి దివంగత వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. అనంతరం ఇడుపులపాయ నుంచి ఎన్నికల సమరశంఖం పూరించారు. వైఎస్సార్ ఘాట్ నుంచి జగన్ బస్సు ముందుకు కదిలింది. ఇవాళ కడప పార్లమెంటు స్థానం పరిధిలో సీఎం జగన్ ఎన్నికల ప్రచార యాత్ర కొనసాగనుంది. వేంపల్లి, వీఎన్ పల్లి, యర్రగుంట్ల ప్రొద్దుటూరు జంక్షన్, పొట్లదుట్టి మీదుగా మేమంతా సిద్ధం యాత్ర సాయంత్రానికి ప్రొద్దుటూరు చేరుకోనుంది. సాయంత్రం ప్రొద్దుటూరులో సిద్ధం సభ నిర్వహించనున్నారు.

## మేమంతా సిద్ధం బస్సు యాత్ర 2 వ రోజు షెడ్యూల్




మేమంతా సిద్ధం బస్సు యాత్ర గురువారం (28-మార్చి) న నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ లోని రాత్రి బస చేసిన ప్రాంతం నుండి ప్రారంభమవుతుంది. ఈ యాత్రలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఉదయం 9 గంటలకు ఆళ్లగడ్డ నుండి నల్లగట్ల, బత్తలూరు, ఎర్రగుంట్ల చేరుకొని గ్రామస్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం గోవిందపల్లి మీదగా చాబోలు శివారులో భోజన విరామం తీసుకుంటారు.అనంతరం నూనేపల్లి మీదుగా నంద్యాల చేరుకుని గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం పాణ్యం, సుగాలిమిట్ట, హుస్సేనాపురం, ఓర్వకల్, నన్నూర్, పెద్దటేకూరు, చిన్నకొట్టాల, కె.మార్కాపురం క్రాస్, నాగలాపురం, పెంచికలపాడులో ఏర్పాటు చేయబడిన రాత్రి బస శిబిరానికి చేరుకుంటారు.

## ఇంటింటి ప్రచారంపై త్వరలో నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

తెలియజేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో శాశ్వత ప్రాతిపదికన ఉన్న రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్థానిక చట్టాలు, అనుమతుల మేరకు ప్రస్తుతం ఉన్న రాజకీయ ప్రకటనల హోర్డింగ్‌లను తొలగించకుండా కొనసాగించాలని జిల్లా ఎన్నికల అధికారులను సిఇఒ ఆదేశించారు. రాజకీయ పార్టీల సమావేశంలో పలువురు నేతలు శాశ్వత కార్యాలయాల్లో హోర్డింగ్‌లను తొలగించడంతోపాటు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఎప్పటి నుంచో శాశ్వత ప్రాతిపదికన ఉన్న పార్టీ కార్యాలయాల్లో అనుమతి పొంది ఉన్న హోర్డింగ్‌లను తొలగించకుండా కొనసాగించాలన్నారు. అయితే ఆ హోర్డింగ్‌ల నిర్మాణాలు బలహీనంగా ఉంటే భద్రత దృష్ట్యా చర్యలు తీసుకోవాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాల్లో 4-8 అడుగుల బ్యానర్, ఒక ఫ్లాగ్‌ను అనుమతించాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని సిఇఒ పేర్కొన్నారు. 48 గంటల ముందు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేని పక్షంలో ఆఫ్‌లైన్ ద్వారా అత్యవసర దరఖాస్తులను స్వీకరించి, ఆ వివరాలు అన్నింటినీ ఎన్కోర్ పోర్టల్లో నమోదు చేసి సకాలంలో అనుమతులు జారీ చేయాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. సి-విజిల్ యాప్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టాన్ని పటిష్టంగా అమలు పరచడం వంటి అంశాలపై ఆయన సమీక్షించారు. రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలతో పాటు పురపాలక చట్టం, స్థానిక సంస్థల చట్టం, జిహెచ్‌ఎంసి చట్టాలను పరిగణనలోకి తీసుకుంటూ అనుమతులు మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. జాతీయ రహదారుల పక్కనున్న హోర్డింగ్‌లను అన్ని రాజకీయ పార్టీలకూ సమాన ప్రాతిపదికన కేటాయించాలన్నారు. నూతన హోర్డింగ్‌లకు అనుమతులను ఏ మాత్రం ఇవ్వొద్దని అన్నారు. ముందస్తు అనుమతితో ప్రైవేటు ప్రాంగణాల్లో సులువుగా తరలించగలిగే ఒక జెండాను, చిన్న బ్యానర్‌ను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతోపాటు అదనపు సిఇఒలు పి కోటేశ్వరరావు, ఎమ్‌ఎన్ హరీందర్‌ప్రసాద్, జాయింట్ సిఇఒ ఎ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఇఒలు కె విశ్వేశ్వరరావు, ఎస్ మల్లిబాబు పాల్గొన్నారు.

## పురందేశ్వరి ఇంట్లో కూటమి నేతల భేటీ

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, పురందేశ్వరితోపాటు పలువురు బిజెపి నాయకులు ఈ సమావేశంలో పాల్గన్నారు. బిజెపి పోటీ చేసే 10 స్థానాలను బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. టిడిపి చీపురుపల్లి, పాడేరు, భీమిలి, దర్శి, రాజంపేట, ఆలూరు, అనంతపురం, గుంతకల్లు నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. జనసేన పాలకొల్లు, విశాఖ దక్షిణ, అవనిగడ్డ నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సరఫరాకు సంబంధించి కాల్ సెంటర్‌కు వచ్చే ఫిర్యాదులపై నిర్దిష్ట కాల వ్యవధిలోపు సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని చెప్పారు. విద్యుత్ పంపిణీ సంస్థల వారీ లోడ్ మానిటరింగ్ సెల్ (ఎల్‌ఎంసి) ద్వారా పరిస్థితులను నిరంతరం మానిటర్ చేయడం ద్వారా మెరుగైన రీతిలో సరఫరాకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామ స్థాయి వరకూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, ఇతర ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ 1912ను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజల్లో పెద్దయెత్తున అవగాహన కల్పించేందుకు పంపిణీ సంస్థల వారీ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ విద్యుత్ సరఫరా పరిస్థితులను సిఎస్‌కు వివరించారు. సరఫరాలో ట్రాన్స్‌ఫార్మర్ బ్రేడ్‌డౌన్, ఇతర అంతరాయాలను నిర్దిష్ట కాల వ్యవధిలో పరిష్కరిస్తున్నామని తెలిపారు. పంపిణీ సంస్థల వారీ విద్యుత్ సరఫరాకు సంబంధించి 9 రకాల ఫార్మాట్ల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వర్చువల్‌గా ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సౌరవ్ గౌర్, కార్యదర్శి కెవివి సత్యనారాయణ, సిపిడిసిఎల్, ఇపిడిసిఎల్ సిఎమ్‌డిలు సంతోష్ రావు, ఐ పృథ్వీతేజ్, ట్రాన్స్‌కో గ్రిడ్ డైరెక్టరు తదితరులు పాల్గన్నారు.

## 'సీమ'కు గోదావరి జలాలు

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారు. మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచితం బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. తాము అధికారంలోకొస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను పెట్టి పేదల కడుపునింపే కార్యక్రమం చేపడతామన్నారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తామని హామీ ఇచ్చారు.



**మదనపల్లిని జిల్లాగా చేస్తా**

టిడిపి అధికారంలోకిస్తే మదనపల్లిని జిల్లాగా చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ పట్టణంలో అన్ని వసతులు ఉన్నా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు, ఎంపి మిథున్‌రెడ్డి వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మదనపల్లిని జిల్లా కానీయకుండా అడ్డుకున్నారని విమర్శించారు. మదనపల్లిని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని, ముస్లి%ఖు%ోర్తి తీరుస్తామని, సాగునీటికి శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు.

## పనసపాడు వెంకన్నని విడివిడిగా దర్శించుకున్న ఎమ్మెల్యే రాజప్ప, వైసీపీ ఇంచార్జ్ దవులూరి

**- ఘన స్వాగతం పలికిన ధర్మకర్త పలుకూరి దంపతులు**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్త పలుకూరి శ్రీనివాసరావు, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వారి కుమారులు పలుకూరి రోహిత్, సుమంత్ లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి వెంకటేశ్వర స్వామికి విశేషాలంకరణ, తోమాల సేవ, అభిషేకం, హెూమం నిర్వహించి, స్వామివారి ప్రసాదం పులిహారతో చేసిన వెంకటేశ్వర స్వామి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఈ రూపాన్ని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప, పెద్దాపురం వైసీపీ ఇన్చార్జ్ ధవులూరు దొరబాబులు విడివిడిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులతో కల్సి ఆలయ ధర్మకర్త పలుకూరి శ్రీనివాసరావు, లక్ష్మి దంపతులు వారి ఇరువురికి ఘన స్వాగతం పలికి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం పక్కనే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మించి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. పనసపాడు గ్రామానికి ఎంతో విశేషం ఉందని ఆలయ ధర్మకర్త పలుకూరి శ్రీనివాసరావు సేవలు మరువలేమని పెద్దాపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరు దొరబాబు అభినందించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్న సంతర్పణలో ఐదువేల మందికి పైగా భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారిని దర్శించుకున్న అందరికీ ఆలయ ధర్మకర్త కుమారులు రోహిత్, సుమంత్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీకట్ల వెంకటేష్ టీడీపీ వైసీపీ పార్టీలకు చెందిన నాయకులు బద్దిరెడ్డి బుజ్జి, కృష్ణంరాజు, కాలా సత్తిబాబు, అమలాపురపు దుర్గాప్రసాద్, కాలా ప్రభాకర్ భక్తులు పాల్గొన్నారు.

## గన్నవరంలో "నిజం గెలవాలి" యాత్ర

**- భువనేశ్వరికి సతీసమేతంగా ఘనస్వాగతం పలికిన యార్లగడ్డ వెంకట్రావు**




**గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్ :** 'నిజం గెలవాలి' యాత్రలో భాగంగా కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటించారు. ముందుగా హనుమాన్ జంక్షన్ కు విచ్చేసిన నారా భువనేశ్వరికి యార్లగడ్డ దంపతులు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. హనుమాన్ జంక్షన్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గం నలువైపుల నుండి పెద్దఎత్తున తెలుగుదేశం, జనసేన, బి.జె.పి పార్టీలకు చెందిన తెలుగుమహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని భువనేశ్వరికి తమ మద్దత్తు తెలియజేశారు. అనంతరం బాపులపాడు మండలం బిళ్ళనపల్లి గ్రామానికి చేరుకున్న భువనేశ్వరి యెదురువాడ కిరణ్, యెదురువాడ బసవరావు కుటుంబ సభ్యులను కలసి తమ కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకొని వారిని పరామర్శించారు. గతంలో చంద్రబాబు అరెస్ట్ అయిన సందర్భములో వీరు ఇరువురు తీవ్ర మనస్తాపానికి గురై మృతిచెందారు. ఈ సందర్భంగా భువనేశ్వరి ఇరువురి కుటుంబాలను కలసి వారికి భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైలుపాలు చేశారని, ఆ సమయంలో 203 మంది తెలుగుదేశం కార్యకర్తలు చనిపోయారని, తెలుగుదేశం పార్టీ నిలబడాలని చంద్రబాబు అభిమానులు, రాష్ట్ర ప్రజలు ఆలోచిస్తున్నారని, ఆ సమయంలోనే ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు బిళ్ళనపల్లి గ్రామానికి చేరుకోవటం జరిగిందని తెలిపారు. ఒకప్పుడు రాజకీయమంటే హుందాగా, గర్వంగా ఉండేదని, ఇప్పుడు ఆపరిస్థితి లేదని ఆవేదన వ్యక్తంచేశారు. చంద్రబాబు కు, నారా లోకేష్ కు ప్రతి ఒక్క కార్యకర్త చేయిచేయి కలిపి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం - జనసేన - బి.జె.పి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు జీవితాన్ని కార్యకర్తలకు అంకితం చేశారని, లీడర్ ఏవిధంగా వుంటే కార్యకర్తలు ఆవిధంగా ఉంటారని అన్నారు. త్వరలోనే మన ప్రభుత్వం రాబోతుందని పతనమైన వ్యవస్థలను సరిచేసి అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిమీద జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసి దోషులను కఠినంగా శిక్షిస్తామని, కార్యకర్తలు, అభిమానులు అధైర్యపడొద్దని హామీఇచ్చారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బి.జె.పి కూటమికి చెందిన మహిళలకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచుమర్తి అనురాధ, జిల్లాపార్టీ ప్రెశిడెంట్ కొనకళ్ళ నారాయణ, చలమలశెట్టి రమేష్ బాబు, లఖమరాజు మల్లికార్జున రాజు, చిరుమామిళ్ల సూర్యం, బచ్చుల సుబ్రహ్మణ్యం (బోసు), దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, జాస్తి వెంకటేశ్వరరావు, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, గొడ్డళ్ల చిన్న రామారావు, రాష్ట్రపార్టీ సెక్రటరిదొంతు చిన్న, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మూల్పూరి సాయి కళ్యాణి, గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, గూడవల్లి నరసింహారావు, వేగిరెడ్డి పాపారావు, ఆలూరి రాంబాబు, వెలివెల వెంకటేశ్వరరావు, జూపల్లి సురేష్, గుజ్జర్లమూడి బాబురావు, అట్లూరి శ్రీనివాసరావు, బొప్పన హరికృష్ణ, మేడేపల్లి రమ, పొదిలి లలిత, మొవ్వ వెంకటేశ్వరరావు, వడ్డిల్లి లక్ష్మి, గరికపటి నాగలక్ష్మి, మండవ రమ్యకృష్ణ, చిక్కవరపు నాగమణి, బుస్సే సరిత, వడ్డీ నాగేశ్వరరావు, బొమ్మసాని అరుణ, చలసాని శ్రీనివాసరావు, కొల్లా ఆనంద్, సాంబు, మొవ్వ వేణుగోపాల్, కుమారస్వామి, సాయిల నాగేశ్వరరావు, కలపాల సూర్యనారాయణ, కొసరాజు సాయి, పరచూరి నరేష్, సుజాత, చిన్నం శ్రీదేవి, వల్లభనేని నాగమణి, యనమదల సతీష్, లావేటి వెంకటేశ్వరరావు, కృష్ణ ప్రసాద్, కలపాల కుమార్, మజ్జిగ నాగరాజు, కొండపల్లి వెంకన్న, కొండేటి నాగరాజు, వేగే కృష్ణారావు, ఓగిరాల నాని, మేడికొండ సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## అసమానతలు

'అన్నపు రాశులు ఒకచోట.. ఆకలి మంటలు ఒకచోట.. హంస తూలికలు ఒక చోట.. అలసిన దేహాలు ఒకచోట.. సంపద అంతా ఒకచోట.. గంపెడు బలగం ఒకచోట..' అంటూ కొన్ని దశాబ్దాల క్రితం ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు అసమానతలపై ధర్మాగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. నేటికీ అవి పెచ్చుమీరుతూనే ఉన్నాయి. అనంతపురం కలెక్టరేట్‌కు సమీపంలోనే దళిత మహిళ అంజలి ఆకలితో అలమటిస్తూ.. కన్నుమూసింది. మరోవైపు భారత్ బ్రిటీష్ రాజ్ నుంచి బిలియనీర్ రాజ్‌గా మారిందని ప్రపంచ అసమానతల ల్యాబ్ నివేదిక ఎత్తిచూపింది.

ప్రభుత్వ ఆదాయమంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకే ఖర్చు చేసెస్తున్నాయని, ప్రజలను బిచ్చగాళ్లుగా చేస్తున్నారని కార్పొరేట్, మీడియాలో ప్రచారం నిత్యం హోరెత్తిపోతూనే ఉంది. మీడియాలో సింహ భాగాన్ని ఆక్రమించిన గోడీ మీడియా సంగతి ఇక చెప్పనక్కరేలేదు. మద్యానికి బానిసై వేధించుకుతినే భర్త, తిండి లేక అలమటిస్తూ అడుక్కుంటున్న ముగ్గురు బిడ్డలు, రోజుల తరబడి ఆహారం లేక బక్కచిక్కి ఆకలితో మరణించిన అంజలి ఉదంతం%ూ%. ఆ ప్రచారంలోనూ, నేటి సంక్షేమ పథకాల అమలులోనూ ఉన్న డొల్లతనాన్ని ఎత్తిచూపుతున్నాయి. అంజలి, ఆమె పిల్లలకు ఆధార్ కార్డే లేదు. ఇంటింటికీ సంక్షేమ పథకాలందిస్తున్నామంటున్న ప్రభుత్వాలకు, అధికారులకు, వాలంటీర్లకు ఇల్లేలేని ఆమె కనిపించనేలేదు. కనీసం బియ్యం అందినా%ూ% అంజలి ప్రాణం నిలబడేదని చెబుతున్న స్థానికుల మాటలు చేదు నిజాలను కళ్లముందుంచుతున్నాయి. 77 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో.. మరీ ముఖ్యంగా 2000 నుంచీ విపరీతంగా పెరిగిపోయిన ఆర్థిక అసమానతలు పేదల ఆకలిచావులకు, రైతుల ఆత్మహత్యలకు కారణభూతమవుతున్నాయి. 15 కోట్ల మంది నిరుపేదలు ఒక్కపూట తిండికోసం అల్లాడుతున్నారని తాజా నివేదిక ఎత్తిచూపింది. 144 కోట్ల మంది ప్రజలు నా అక్కచెల్లెల్లు, అన్నదమ్ములు అని నిత్యం ప్రధాని మోడీ వల్లెవేస్తుండగానే%ూ% ప్రపంచ ఆకలి సూచీలో 125 దేశాలకు గాను అట్టడుగున 111వ స్థానానికి మనదేశం దిగజారింది. 2015 నుంచి పురోగతి శూన్యమని గ్లోబల్ హంగర్ ఇండెక్స్ తేల్చిచెప్పింది. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లోనే 38 శాతం మంది పోషకాహారలోపంతో బాధపడుతున్నారు. ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న కార్పొరేట్ల ఆదాయం, వారి దురాశే పేదరికాన్ని రోజురోజుకూ వృద్ధి చేస్తోందని ఆక్స్‌ఫామ్ తేల్చిచెప్పింది.

1947 నుంచి 80 వరకూ అసమానతలు తగ్గుముఖం పట్టగా, నయా ఉదారవాద ఆర్థిక విధానాల అమలుతో అసమానతలు పెరిగాయి. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంపద కేంద్రీకరణ మరింత పెరిగిపోయింది. 1951లో 11.5 శాతం జాతీయాదాయం మాత్రమే వారి చేతుల్లో ఉండేది. 10 శాతం సంపన్నుల చేతిలో 1951లో 36.7 శాతం సంపద ఉండగా, 2022 నాటికి 57.7 శాతానికి పెరిగిపోయింది. అంతేలే పేదల గుండెలు.. అశ్రువులే నిండిన కుండలు అని మహాకవి శ్రీశ్రీ అన్నట్లు పేదల బతుకులు రోజురోజుకూ తీసికట్టుగా మారిపోతున్నాయి. దిగువన ఉన్న 50 శాతం మంది ఆదాయం 1951లో 20.6 శాతం ఉండగా, 2022 నాటికి 15 శాతానికి పడిపోయింది. జనాభాలో దాదాపు 40 శాతంగా ఉన్న మధ్యతరగతి ఆదాయం కూడా 42.8 శాతం నుంచి 27.3 శాతానికి తగ్గిపోయింది. 2022లో మనదేశ జాతీయాదాయంలో 22.6 శాతం, 40.10 శాతం ఆస్తి ఒకశాతం సంపన్నుల చేతిలో ఉంది. 1991లో ఒకే ఒక శతకోటీశ్వరుడు ఉంటే 2022 నాటికి 162కి పెరిగిపోయింది. ఆరోగ్యం, విద్య, పోషకాహారం వంటి విషయాలలోనూ ప్రభుత్వ పెట్టుబడులు సగటు భారతీయుల స్థితిగతులను మార్చేకన్నా సంపన్నులకు కట్టబెట్టేందుకు దోహదం చేస్తున్న దుస్థితిని నివేదిక ఎత్తిచూపింది. బడా పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వానికి మధ్య సంబంధాలు పెరిగిపోవడాన్ని, ఏక వ్యక్తి కేంద్రంగా నిరంకుశ పాలనకు దారితీస్తుందని హెచ్చరించింది. హిందూ మతతత్వ రాజకీయాలు, కార్పొరేట్ క్యాపిటల్ కలిసి దేశాన్ని లూటీ చేసిన పరిస్థితుల్లో ప్రముఖ ఆర్థిక వేత్తలు థామస్ పికెట్టి, లూకాస్ ఛాన్సెల్, నితిన్‌కుమార్ భారతి, అన్మోల్ సోమంచి తదితరులు రూపొందించిన ఈ నివేదిక ప్రస్తుత పరిస్థితిని కళ్లకు కట్టాయి. తాజాగా ఎన్నికల బాండ్ల విషయంలోనూ మోడీ సర్కారుకు, కార్పొరేట్లకు ఉన్న అనుబంధాన్ని తేటతెల్లం చేసింది. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మతతత్వ, కార్పొరేట్ రాజ్‌ను మట్టికరిపించాలి. అందుకు ఉక్కు సంకల్పం తీసుకోవాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# హెల్త్ వాయిస్

### సోడాకి బదులు ఈ డ్రింక్ తాగితే రుచితో పాటు

# రోగనిరోధక శక్తి



వేసవి కాలం ప్రారంభమైన వెంటనే, ప్రజలు ఏదైనా చల్లగా తాగాలని భావిస్తారు. రుచి కోసం, ప్రజలు తరచుగా కూల్ డ్రింక్స్ ని తాగి దాని వల్ల కలిగే హానిని విస్మరిస్తారు. సోడా పానీయాలలో సోడియం, కార్బన్ ఆరోగ్యానికి చాలా హానికరం. ఈ వ్యక్తులలో అకాల అధిక రక్తపోటు, గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. దాని రుచిని మెరుగుపరచడానికి, కృత్రిమ స్వీటెనర్ ఉపయోగిస్తారు. సోడా డ్రింక్స్ తాగడం వల్ల టైప్ 2 డయాబెటిస్, క్యాన్సర్, ఆస్తమా వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే నాచురల్ ఎనర్జీ డ్రింక్స్ తాగాలంటున్నారు నిపుణులు.

1.కొబ్బరి నీరు : మీరు వేసవిలో రిఫ్రెష్ డ్రింక్ కోసం చూస్తున్నట్లయితే సోడాకి బదులుగా కొబ్బరి నీళ్లను తాగవచ్చు. కొబ్బరి నీళ్లలో ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. దీనితో పాటు కొబ్బరినీళ్లు తాగడం వల్ల శరీరానికి తగిన పోషకాహారం అందడంతో పాటు రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మీ బరువు తగ్గించే ప్రయాణంలో కూడా మీరు దీన్ని తాగవచ్చు.

2.నిమ్మ నీరు : ఎసిడిటీని తొలగించేందుకు సోడాకి బదులు లెమన్ వాటర్ తాగవచ్చు. విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల డీహైడ్రేషన్ నుంచి కాపాడుతుంది. ఒక వైపు సోడా బరువును పెంచుతుంటే, మరోవైపు నిమ్మరసం నీరు బరువును నియంత్రించడాన్ని సులభతరం చేస్తుంది.

3. హెర్బల్ టీ : భారతదేశంలోని ప్రజలకు టీ ఉత్తమమైన పానీయం, కాబట్టి మీరు రిఫ్రెష్‌మెంట్ పానీయం కోసం చూస్తున్నట్లయితే, మీరు హెర్బల్ టీని తాగవచ్చు. ఇందులో మందార, గులాబీ, చామంతి టీ తయారు చేసుకోవచ్చు. హెర్బల్ టీలలో యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి.

4. పుదీనా పానీయం : మీరు వేసవిలో శీతల పానీయాలు తాగడం ఇష్టం ఉంటే, మీరు పుదీనా డ్రింక్ తాగవచ్చు. వేసవిలో పుదీనా పానీయం తాగడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. ఇది మీ చర్మాన్ని ఆరోగ్యంగా, మెరుస్తూ ఉండటానికి సహాయపడుతుంది.

## వేసవిలో మిమ్మల్ని హైడ్రేటెడ్‌గా వుంచే 8 పండ్లు ఇవే, తినండి



%వేసవికాలంలో శరీరం డీహైడ్రేషన్‌కి గురవుతుంటుంది. అందువల్ల శరీరానికి పుష్కలంగా నీరు అందించాల్సి వుంటుంది. వేసవి వడదెబ్బ తగలకుండా వుండాలంటే ఈ క్రింది 8 పండ్లను ఆహారంలో భాగంగా చేసుకోవాలి.

అవేమిటో తెలుసుకుందాము. కొబ్బరి నీళ్లలో ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్, పొటాషియం, ఫైబర్, కాల్షియం, మినరల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. అందుకే కొబ్బరి నీళ్లు తాగితే శరీరాన్ని హైడ్రేటెడ్‌గా వుంచుకోవచ్చు. పుచ్చకాయంలో 92 శాతం నీరు వుంటుంది. కనుక వీటిని వేసవిలో తింటుంటే శరీరం హైడ్రేట్‌గా వుంటుంది.కీరదోసలో 95 శాతం వరకూ నీరు వుంటుంది కనుక వేసవిలో శరీరంలో నీటి శాతాన్ని తగ్గకుండా చూస్తాయి.తియ్యగా ఉండే కర్బూజా పండ్లు తినడం వలన శరీరానికి లవణాలు అందుతాయి. నీటి శాతం పెరుగుతుంది. వేసవి తాపం తీరుతుంది. బొప్పాయి పండ్లలో కూడా నీటిశాతం ఉంటుంది కనుక వీటిని తింటుంటే వేసవిలో వచ్చే రుగ్మతల నుండి దూరంగా వుండొచ్చు. స్ట్రాబెర్రీస్ తింటుంటే కూడా రోజువారీ శరీరానికి అవసరమైన నీరు అందుతుంది, ఫలితంగా వేసవిలో అలసినట్లు వుండదు. వేసవిలో మ్యాంగో జ్యూస్ ప్రేగు వ్యాధులకు వ్యతిరేకంగా జీర్ణాశయానికి సహాయపడుతుంది, కాలేయ ఆరోగ్యానికి కూడా అది మేలు చేస్తుంది.



## యువతలో పెరుగుతున్న క్యాన్సర్.. ప్రారంభంలో గుర్తించకపోతే ప్రమాదమేనా?

ప్రస్తుతం రోజు రోజుకు క్యాన్సర్ కేసులనేవి విపరీతంగా పెరుగుతున్నాయి. వయస్సుతో సంబంధం లేకుండా క్యాన్సర్ అనేది వస్తుందని చెబుతున్నారు నిపుణులు. ప్రారంభంలోనే దీనిని గుర్తిస్తే ఎలాంటి ప్రమాదం ఉండదని, లేకపోతే ప్రాణానికే ముప్పు అని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యువత ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నట్లు సర్వేలో వెల్లడైంది. యువతలో పేగు క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్స్ వారసత్వంగా వచ్చే అవకాశాలు ఉన్నాయంట. అదేవిధంగా మనం తీసుకుంటున్న ఆహారం, జీవనశైలి, పర్యావరణ కారకాలు కూడా యువతలో క్యాన్సర్‌ను పెంచుతున్నాయంట. అందువలన యువత ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 45 ఏళ్లలోపు ఉన్న వారు చాలా మంది క్యాన్సర్‌తో పోరాటం చేస్తున్నారంట. కానీ వారు క్యాన్సర్‌ని త్వరగా గుర్తించకపోవడం వలన ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పొత్తికడుపులో విపరీతమైన నొప్పి, మోషన్‌లో బ్లడ్ రావడం, మల బద్ధకం లాంటి సమస్యలతో బాధపడేవారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని వారు చెబుతున్నారు. ఇక ఇటీవల ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ క్యాన్సర్, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు చాలా వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. కాగా, తాను తాజాగా ఓ వీడియోను విడుదల చేసింది. అందులో ఆమె మాట్లాడుతూ.. పొత్తి కడుపు నొప్పితో ఆసుపత్రిలో చేరగా, తనకు క్యాన్సర్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అది ప్రారంభ దశలోనే ఉంది, ఈ మేరకు నేను చికిత్స తీసుకుంటున్నాను అందులో పేర్కొన్నారు.

## రాజకీయ పార్టీలు పోటీ చేయుచున్న అభ్యర్థులు జిల్లా

# యంత్రాంగానికి పూర్తిగా సహకరించాలి

## జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు

**అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్**

సార్వత్రిక ఎన్నికలు శాంతియుత వాతావర ణంలో నిష్పక్షపాతంగా సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీ లు పోటీ చేయనున్న అభ్యర్థు లు జిల్లా యంత్రాంగానికి పూర్తిగా సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ నందు జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఈ వారం ఎన్నికలకు సంబంధించి చేపట్టిన ప్రక్రియను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగాలంటే సరైన ఓటరు జాబితా ప్రాథమిక అవసరమన్నారు ఎన్నికల ప్రక్రియ సక్రమంగా సాగేటట్లు చూడడంలో రాజకీయ పార్టీలతో పాటుగా పౌర సమాజం పాత్ర కూడా ముఖ్యమన్నారు. ప్రజాస్వామ్యం సవ్యంగా పనిచేయడంలో ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తానన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిష్పక్షపాతంగా నిర్భయంగా వినియోగించుకోవడం ఎంత అవసరమో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగేటట్లు సహకరించడం కూడా అంతే అవసరమన్నారు ఎన్నికలు సజావుగా శాంతియుతంగా జరగడానికి ఎవరు అడ్డుపడ్డ ఆ వ్యక్తుల్ని, శక్తుల్ని కఠినంగా శిక్షించడానికి కట్టుదిట్టమైన చట్టాలను ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిందన్నారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే ఎన్నికల్లో అవినీతి వ్యవహారాలు ఎన్నికలకు సంబంధించిన అపరాదాలు లేకుం డా చూడడానికి రాజకీయ పార్టీల తోడ్పాటు చాలా అవసరమ న్నారు.సమాజంలో కులాలు జాతుల మధ్య మతపరమైన లేదా భాషా పరమైన ఉద్రేకాలను కలిగించే కార్యకలాపాలు నిర్వ హించరాదని కోరారు. కుల%శీ% మతపరమైన భావాల పరంగా అభ్యర్థనలు చేయకూడదని ఆయన స్పష్టం చేశారు ఎన్నికల ప్రచారంలో మసీదులు చర్చిలు దేవాలయాలు ఆరాధన ప్రదేశాలను వేదికగా ఉపయోగించరాదన్నారు, లంచం ఇవ్వడం ఓటర్లను బెదిరించడం అసలు ఓటరు బదులు వేరే వ్యక్తులను ఓటర్లుగా వ్యవహరింప చేయడం నేరమన్నారు. పోలింగ్ పూర్తవ దానికి నిర్ణయించిన సమయానికి ముందు 48 గంటల కాలంలో మీటింగులు నిర్వహించ రాదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాల న్నారు. సభలు ఏర్పాటు చేయాల నుకున్న ప్రదేశంలో ఏమైనా నిషేధా త్మక, నిర్బంధాత్మక ఆదేశాలు ఉన్నట్లయితే వాటి గురించి ముందు గానే తెలుసుకోవాలని సూచించా రు. సభలు ఏర్పాటు చేసి సందర్భంలో లౌడ్ స్పీకర్లు సంబం ధించి ముందుగా అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. ఊరేగింపులకు



సంబంధించి మొదలయ్యే సమయం వెళ్లే మార్గం ఊరేగింపు ముగింపుకు వచ్చే సమయం ప్రదేశం వగైరా విషయాలను దరఖాస్తులో కచ్చితంగా పేర్కొనాలన్నారు ఊరేగింపులు రోడ్లపై నిర్వహించే సందర్భంలో రోడ్డుకి ఎడమ భాగంగా నిర్వహిస్తూ పౌర జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా వ్యవహరించి ట్రాఫిక్ రద్దీ లేకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ఊరేగింపులలో పోలీసులు నిర్దేశాలను సలహాలను కచ్చితంగా పాటించాలన్నారు. పోలింగ్ రోజున ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవడానికి ప్రశాం తంగా పోలింగ్ జరగడానికి ఎన్నికల విధులలో ఉన్న అధికారులకు పూర్తిగా సహకరించాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా మద్యం డబ్బులు బహుమతులు మత్తు పదార్థాలు సరఫరా చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున కామన ప్రభాకర్ రావు, భారతీయ జనతా పార్టీ తరఫున దూరి రాజేష్, సిపిఎం తరపున కారం వెంకటేశ్వరరావు, బహుజన సమాజ్ పార్టీ తరఫున కాశీ లక్ష్మీ భవాని ఎన్నికల సెక్షన్ సూపరిం టెండెంట్ టి వైద్యనాథ శర్మ సిబ్బంది రవిశంకర్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ నుండి టిడిపిలోకి బారి చేరికలు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

వైసీపీ నుంచి టిడిపి లోకి అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం వానపల్లి పాలెం గ్రామ అధ్యక్షులు నల్ల వెంకటేశ్వరావు (బాపండు) అధ్యక్షతన అమలాపురం అసెంబ్లీ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అయినా అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో జరిగింది. ఉప్పలగుప్తం మండలా నికి చెందిన వైసీపీ నేతలు అంగాని వెంకటరావు, ఆంగాని నూకరాజు, మల్లాడి అప్పారావు, అయితాబత్తుల భాస్కరరావు, దొనిపాటి కృష్ణమూర్తి, రేవు సత్యనారాయణ, దోనిపాటి చిన్న, చెవల ప్రసాద్, మధుర శ్రీనివాసరావు, కాశి నాని బాబు, కాశి సాయికుమార్, గోసింగి విష్ణు నరసింహా,ఉందుర్తి అఖిల్, నక్క రమేష్, దాకరపు రాజేష్,కొంకి బాలాజీ, పేరురి దుర్గ ప్రసాద్,పెరురి చిన్న, మధుర రమణ బాబు, పంతకంటి రాజేష్ కుమార్, నల్ల రాజు పలువురు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగెల నానాజీ, నిమ్మకాయల సూరిబాబు, మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, లంకే భీమరాజు, కంకటాల రాంబాబు, మల్లాడి వెంకటరమణ, చిక్కం అబ్బులు, ఆకేటి పెద్ద, సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంఛార్జిలు, యూనిట్ ఇన్చార్జి లు,బూత్ కన్వీనర్లు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం 28 మార్చి 2024

www.viswamvoice.com




# ఇంతింతై.. రెట్టింపై..



## పెరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వ్యయం

## తొలి ఎన్నికల్లో గరిష్ట పరిమితి రూ.లక్ష

## ప్రస్తుతం అసెంబ్లీకి రూ.40 లక్షలు, పార్లమెంట్కు రూ.95 లక్షలు

## అభ్యర్థుల ఖర్చు పక్కాగా ఉండాల్సిందే..

**సార్వత్రిక ఎన్నికల సమరంలో డబ్బు కీలకపాత్ర పాత్ర పోషిస్తుందన్నది ఎవరూ కాదనలేని అంశం! ఎన్నికల నియమావళి ప్రకారం అభ్యర్థులు ఇష్టారీతిన డబ్బు ఖర్చు పెట్టడానికి వీలులేదు. ప్రస్తుతం అసెంబ్లీ అభ్యర్థుల వ్యయపరిమితి గరిష్టంగా రూ.40 లక్షలు, పార్లమెంట్ అభ్యర్థులకు రూ.95 లక్షలుగా నిర్ణయించారు. తొలినాళ్లలో అభ్యర్థుల వ్యయ పరిమితి రూ.లక్ష మాత్రమే ఉండగా ఇంతింతై వటుడింతై అన్నట్లు ఇప్పుడు రూ.40 లక్షలకు చేరింది. 1952లో జరిగిన తొలి ఎన్నికల నుంచి చూస్తే నలభై రెట్లు పెరిగింది.**

కాకినాడ రూరల్ : సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజు నుంచి జిల్లా వ్యాప్తంగా ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమయ్యారు. సభలు, ర్యాలీలు, భోజనాలు, వాహనాలు ఇలా ఎన్నో ఖర్చులు ఉంటాయి. ఎన్నికల రణరంగంలో పైచేయి సాధించడానికి అభ్యర్థులు హద్దులు దాటకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను నిర్దేశించింది. వీటిని పక్కాగా అమలు చేసేందుకు ప్రత్యేక తనిఖీ బృందాలను నియమించింది. వారు నిత్యం షాడోల్లా ఉంటూ అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను లెక్కిస్తారు. హద్దు దాటితే పోటీపై అనర్హత వేటు పడే ప్రమాదమూ ఉంటుంది. జిల్లాలో ఎన్నికల బరిలో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపై 'విశ్వంవాయిస్' కథనం.

### నామినేషన్ నుంచి అమలులోకి..

ఎన్నికల మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి ఖర్చు లెక్కిస్తారు. అభ్యర్థి ఏదైనా జాతీయ బ్యాంకులో ఖాతా తెరిచి లావాదేవీలు నిర్వహించాలి. ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎప్పటికప్పుడు ఖర్చులను నమోదు చేస్తారు.

### షాడోలా నిఘా..

నామినేషన్ తర్వాత అభ్యర్థులు చేపట్టే ప్రతి కార్యక్రమాన్నీ పరిశీలకులు పర్యవేక్షిస్తారు. ప్రచారం, సభలు, సమావేశాలకు ముందుగా అనుమతి తీసుకోవాలి. అధికారులు ఆయా కార్యక్రమాలను పరిశీలించి వీడియోలు తీసుకుంటారు. సభలు, సమావేశాలకు చేసిన ఖర్చు, వచ్చిన వాహనాలు, భోజనాల ఖర్చు తదితరాలను లెక్కించి షాడో రిజిస్టర్ లో నమోదు చేస్తారు. అభ్యర్థులు పోలింగ్ నాటికి ఖర్చు వివరాలను మూడు పర్యాయాలు అకౌంటింగ్ టీంతో తనిఖీ చేయించుకోవాల్సి ఉంటుంది.

### ప్రలోభపెట్టేలా ఖర్చు చేయరాదు..

ఓటర్లను ప్రలోభపెట్టడం, ప్రభావితం చేసేందుకు అభ్యర్థులు ఎలాంటి ఖర్చు చేయరాదు. తనిఖీల్లో పట్టుబడిన నగదు, సామగ్రి అభ్యర్థిదని తేలితే అభ్యర్థుల వ్యయంలో చేరుస్తారు. రోజువారీగా అభ్యర్థుల ఖర్చుతో పాటు పార్టీ జెండాలు, బ్యానర్లు, కరపత్రాలు, పోస్టర్లు, టోపీలు, కండువాలు, భోజనాలు, వాహనాల అద్దె, ఇంధనం, సభా వేదికలు, మైకులు, పత్రికలు, టీవీ, సోషల్ మీడియా ప్రకటనలకు చేసే ఖర్చును అభ్యర్థి ఎన్నికల వ్యయంగా లెక్కిస్తారు. వీటిలో ప్రతిదానికీ బిల్లు సమర్పించాలి.

### పెరుగుతున్న వ్యయ పరిమితి..

1952 సాధారణ ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థుల వ్యయ పరిమితి రూ.లక్ష ఉండేది. 1962 నాటికి రూ.3 లక్షలకు, 1971 ఎన్నికల్లో రూ.4 లక్షలకు, 1975 నాటికి రూ.5 లక్షలకు చేరింది. 1984 అసెంబ్లీ ఎన్నికల్లో రూ.10 లక్షలకు చేరగా, 1991 నాటికి రూ.12 లక్షలకు పెంచారు. 1999లో రూ.15 లక్షలు, 2004 నాటికి రూ.17 లక్షలు, 2009లో రూ.26 లక్షలు, 2014లో రూ.28 లక్షల పరిమితిని నిర్ణయించారు. ఇది ప్రస్తుత ఎన్నికల్లో రూ.40 లక్షలకు చేరింది.

### లెక్క చూపకున్నా వేటే..

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే వారి ప్రచారం వ్యయ పరిమితి రూ.40 లక్షల వరకు, పార్లమెంట్ అభ్యర్థులు రూ.95 లక్షల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉంటుంది. ఫలితాలు వెల్లడించిన తేదీ నుంచి 30 రోజుల్లోపు అభ్యర్థులు తమ పూర్తిస్థాయి ఖర్చు వివరాలను బిల్లులతో సహా అధికారులకు అప్పగించాలి. పరిమితికి మించి ఖర్చు చేసినా, వ్యయానికి సంబంధించిన లెక్కలను సరైన సమయంలో చూపకున్నా వారిపై వేటు పడడంతో పాటు తర్వాతి ఎన్నికల్లో పోటీచేసే హక్కు కోల్పోవాల్సి ఉంటుంది.



## రెడ్డి సుబ్రహ్మణ్యంని మర్యాదపూర్వం కలిసిన తేదేపా నాయకులు





**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులుగా నియమితులయిన రెడ్డి సుబ్రహ్మణ్యం బుధవారం పి. గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు , అంబాజీపేట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు అయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేసి సత్కరించడం జరిగింది. ఈసందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని , జనసేన పార్టీని అఖండ భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నార చంద్రబాబునాయుడునీ ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నం బాల విజయరావు, పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ సంచార జాతుల (గంగిరెద్దుల) డైరెక్టర్ యడ్లపల్లి తుక్కియ్య , డాక్టర్ సెల్ అధ్యక్షులు గెల్లా అశోక్, ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య , మోకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మరోసారి రానున్నది జగనన్న ప్రభుత్వమే

### - కూటమి అంటే కుంపటి - ఉభయ గోదావరి జిల్లాల మహిళా జోనల్ ఇంచార్జ్, ఏపీ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో మరోసారి రానున్నది జగనన్న ప్రభుత్వమేనని, జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి అని ఉభయగోదావరి జిల్లాల మహిళా జోనల్ ఇంచార్జ్, ఏపీ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి పార్టీలన్నీ కలిసి కూటమిగా ఏర్పడి జగన్ ను గద్దె దింపాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారని కానీ కూటమి వలన కుంపటి తప్ప ఒరిగిందేమీలేదని ఎద్దేవా చేశారు. జగన్ ప్రజలను ఒకటే కోరుతున్నారని మా ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరిగిందనిపిస్తేనే ఓటు వేయండి అని అన్నారన్నారు. మూడు పార్టీలు కాదు ముప్పై పార్టీలు కూటమిగా వచ్చినా ప్రజలు జగన్ ను గెలిపించుకునే పరిస్తితి ఉందని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రం సంక్షేమమంతో అభివృద్ధి చెందాలంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని నాగమణి పేర్కొన్నారు.

## కోరుకొండ నరసన్న కళ్యాణోత్సవదాయం లెక్కింపు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి చిరు కళ్యాణ మహోత్సవంలో వివిధ రూపాల్లో వచ్చిన ఆదాయాన్ని బుధవారం ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్వి రంగరాజ బట్టర్ అన్నవరం దేవస్థానం అధికారులు సమక్షంలో లెక్కించారు. దర్శనం టికెట్ల నిమిత్తం2,37,910 రూపాయలు, కట్న కానుకల నిమిత్తం 34,273 రూపాయలు, లడ్డు ప్రసాద్ నిమిత్తం 3,01,100 రూపాయలు, స్వామి వారి కళ్యాణ మహోత్సవ టిక్కట్ల విక్రయాల నిమిత్తం 11,12,570 రూపాయలు, అన్నదానం నిమిత్తం 31,905 రూపాయలు, జోళ్ళు స్టాండ్ నిమిత్తం 36,000 రూపాయలు, తలనీలాల నిమిత్తం 5,500 రూపాయలు, కొబ్బరి చెక్కల నిమిత్తం 76,500 రూపాయలు వెరసి 20,77,930 ఆదాయం సమకూర్నట్లు అన్నవరం దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సి - విజిల్ యాప్ లో నమోదైన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుంది

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు-2024 కు సంబంధించి జిల్లాలో సీ-విజిల్ యాప్ లో నమోదైన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కృతికాశుక్లా తెలిపారు. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా ..విజయవాడ



ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి బుధవారం అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కృతికా శుక్లా కాకినాడ ఆమె క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. సీ-విజిల్ యాప్, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఫిర్యాదు(ఈఎస్ఎంఎస్), ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఫిర్యాదుల పరిష్కారం, జిల్లాలో ఎన్నికల సక్రమ నిర్వహణకు అవసరమైన సన్నద్ధత ఇతర ఎన్నికల అంశాలపై సీఈవో ముఖేష్ కుమార్ మీనా ఈ సందర్భంగా జిల్లా కలెక్టరలతో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటన విడుదలైన నేపథ్యంలో జిల్లాలో కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణకు ప్రతిష్ట ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, సీ- విజిల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులను, అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా సీఈవో ముఖేష్ కుమార్ మీనా కు వివరించారు.

## వజ్రకూటంలో వరుపుల సత్యప్రభ ఎన్నికల ప్రచారం...!

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సత్యప్రభ తన ఎన్నికల ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు. స్థానిక మాజీ సర్పంచ్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ నేతృత్వంలో జరిగిన ఈ ప్రచారం సందర్భంగా సాయంత్రం 5 గంటలకు వజ్రకూటం గ్రామ ప్రవేశ ద్వారం వద్దకు సత్యప్రభ చేరుకోగానే భారీ మేళ, తాళాల సంగీత వాయిద్యాల హోరుతో, పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సత్యప్రభకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. క్రేన్ సహాయంతో భారీ గజమాలను ఆమె తోబాటు మిగతా ఒకరిద్దరు ముఖ్యనాయకుల మెడలో వేసారు. అనంతరం దుర్గాదేవి, శ్రీసీతారామచంద్రస్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల్లో దేవీ, దేవతల విగ్రహాలకు పూల మాలలను వేసి, టెంకాయలను కొట్టి ఆమె తన విజయాన్ని కింక్షించారు. అనంతరం తెలుగు దేశం పసుపు దండు వెంట రాగా ఆమె ఇంటింటికి వెళ్లి, ప్రతీ ఒక్కరినీ నేరుగా పలుకరిస్తూ, పార్టీ ప్రచార కరపత్రాలను పంచి తనను ఆశీర్వదించి ఓట్లేసి విజయాన్ని చేకూర్చమని సత్రప్రభ అభ్యర్థించారు. ఆమెకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మారథం పట్టారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి ఎమ్మెల్యే కావాలనే కోరిక నెరవేర కుండానే ఏడాది క్రితం అకాలంగా అసువులు బాసిన వరుపుల రాజా సతీమణియే ప్రస్తుత ప్రచారకర్త ఈ సత్యప్రభ కావడంతో రాజా మీద అభిమానం కొంత, సానుభూతి కొంత సత్యప్రభ పట్ల ప్రజాభిమానం వెల్లువలా వ్యక్తం అయ్యింది. మహిళా ఎమ్మెల్యే అభ్యర్థిని కావడంతో సత్యప్రభను గ్రామ మహిళలు అక్కున చేర్చుకున్నారు. తమ ఇంటి ఆడబిడ్డలా సాదరంగా ఆహ్వానించారు. మంచిగా గౌరవించారు. ఆమె వెంట పాదం కలిపారు. ఆమెకు ఎక్కడి కక్కడ మంగళ హారతులు ఇచ్చి, ఆమెకు విజయతిలకం దిద్ది ఆమెను ప్రజలు ఆశీర్వదించారు. ఎంతో శ్రమించి పక్కా ప్రణాళిక ప్రకారం ఈ ప్రచారం విజయవంతం అయ్యేలా మాజీ సర్పంచ్ కీర్తి సుభాష్ కృషి చేశారు. ఒక్క వజ్రకూటం నుంచే కాకుండా మొత్తం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పార్టీ శ్రేణులు, స్త్రీలు, పురుష అభిమానులు కదిలొచ్చి ఆమె వెంట ప్రచారంలో తమ వంతు భాగస్వామ్య పాత్రను ఇతోధికంగా పోషించారు. ఇదే ప్రచారం కోసం మూడు గంటల నుంచి ఎదురు చూడాల్సి రావడం, ఐదు గంటలకు ప్రారంభం కావడంతో ఐదు గంటల వరకు ప్రచారం సాగాక పొద్దుగుంకడంతో పొరుగూళ్ళ ప్రజానీకం కాస్త ముందుగా తిరుగు పయనమై నప్పటికీ ఆ తర్వాత రాత్రి సుమారు 8.30 గంటల సమయం వరకూ కూడా ప్రచారం కొసాగింది. తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి అభ్యర్థిని కావడంతో ఈ మూడు పార్టీల జెండాలు కనిపించి నప్పటికీ పార్టీ జనాలు మాత్రం తెలుగు దేశం వారే ఎక్కువగా కనిపించారు. జనసేన పార్టీ నుంచి ఏదో కొద్దిగా కనిపించి నప్పటికీ భారతీయ జనతా పార్టీ నుంచి ఒకే ఒక్కరు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు పర్వత సురేష్, రాష్ట్ర





టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు (శివ), మండల పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, కార్యదర్శి ఓలేటి లక్ష్మీనారాయణ, గౌరంపేట మాజీ సర్పంచ్ పాకల శివప్రసాదరావు, గుండ్రాజు సత్తిబాబు, జనసేన జిల్లా నాయకులు కరణం సుబ్రహ్మణ్యం, ఉమ్మడి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మందేశ్వర స్వామి,శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానాలా హుండీలు లెక్కింపు



**కొత్తపేట మార్చి 27. విశ్వం వాయిస్ న్యూస్.**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి మరియు క్షేత్ర పాలకుడు శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానాలా హుండీలను దేవదాయ ధర్మదాయ అధికారుల సమక్షంలో లెక్కించడం జరిగింది. మూడు నెలలకు గాను శ్రీ మందేశ్వర స్వామి వారి హుండీ ద్వారా రూ.2,80,257/- అన్న దానం హుండీ ద్వారా రూ. 17,411/- లు క్షేత్ర పాలకుడు శ్రీ వేణుగోపాల స్వామి వారి హుండీ ద్వారా రూ.15,661/-లు ఆదాయం వచ్చినది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో వెలిచేరు ఆలయ ఈఓ ఆకుల సత్య వర్ధన్ రావు, గ్రామ వీ ఆర్ ఓ ఉత్తమ కుమారి, మరియు దేవస్థానం అర్చకులు, వేదంపండితులు, మరియు దేవస్థానం సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు అని కె. విజయ లక్ష్మి, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

## రాజానగరం నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం- జక్కంపూడి.

**-జక్కంపూడి నరసన్నకు ప్రత్యేక పూజలు.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో వైఎస్ఆర్సిపి కరపత్రలను నరసన్న ముందు ఉంచి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో నరసన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రాజనగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం ఎన్నికల ప్రచారానికి ఆర్యవైశ్యులతో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గం మునుపెన్నడూ ఏ ప్రభుత్వంలోనూ లేని విధంగా అభివృద్ధి,సంక్షేమంతో పరుగులు పెట్టించామన్నారు. కులమతాలకు పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించమన్నారు. రాజానగరం నియోజకవర్గంలోని మూడు మండలాల్లో వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి ఇంటింటికి వెళ్లి ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మరోసారి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన అన్నారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి కేంద్ర కమిటీ సభ్యులు జక్కంపూడి విజయలక్ష్మి, వైఎస్ఆర్ సీపీ నాయకులు తిరుమల శెట్టి సత్యనారాయణ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న వ్యాపారుల వద్దకు వెళ్లి మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి, జక్కంపూడి రాజాకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యం నివాసం వద్ద నెలకొన్న పండుగ వాతావరణం



**కొత్తపేట మార్చి 27.విశ్వం వాయిస్ న్యూస్** .తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడిగా రెడ్డి సుబ్రహ్మణ్యాన్ని పార్టీ అధిష్టానం నియమించింది. దీంతో కొత్తపేటలోని రెడ్డి సుబ్రహ్మణ్యం నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. జిల్లావ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి సుబ్రహ్మణ్యాన్ని ఘనంగా సత్కరిస్తున్నారు. దుస్సాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

## పొలిట్ బ్యూరో సభ్యులుగా ఎన్నికైన మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం

**కొత్తపేట మార్చి 27. విశ్వం వాయిస్ న్యూస్.**



పొలిట్ బ్యూరో సభ్యులుగా ఎన్నికైన మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం, జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు, పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, టీడీపీ నాయకులు. ఈకార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, నల్ల రమణ, సిద్దాబత్తుల బహుదూర్, అత్తిలి వేంకటేశ్వరావు, రిశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఎస్సై అశోక్ స్పెషల్ డ్రైవ్ నెంబర్ ప్లేట్ లేని ఐదు మోటార్ వెహికల్ ను సీజ్

**కొత్తపేట మార్చి 27.విశ్వం వాయిస్ న్యూస్** .కొత్తపేటలో తనిఖీల్లో భాగంగా ఎస్సై అశోక్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు దీనిలో భాగంగా నెంబర్ ప్లేట్ లేని ఐదు మోటార్ వెహికల్ ను సీజ్ చెయ్యడం జరిగిందని ఎస్సై అశోక్ రైటర్ వరప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్లు, డ్రైనేజీలు నిర్మించండి ....

## వరుపులకు వినతి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**
మాకు రోడ్లు, మురుగు కాల్వల(డ్రైనేజీ)ను నిర్మించాలని ఎస్.జగ్గజపేట పంచాయతీ గ్రామస్తులు వరుపుల సుబ్బారావును కోరారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం ఎస్.జగ్గంపేట పంచాయతీ పరిధిలోని ఎస్.జగ్గంపేట, వాడ్రేవు వెంకటాపురం గ్రామాల్లో నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు బధవారం గడప డగపకూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరుతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సర్పంచ్ బైరా ఉప్పారావు (బుజ్జి) నేతృత్వంలో ఈ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వాడ్రేవువెంకటాపురం గ్రామస్తుల్లో కొందరు తమకు గృహ నిర్మాణ పధకాలను మంజూరు చేయాలని, మరికొన్ని మురుగు కాల్వలను కూడా నిర్మించాలని, అలాగే ఎస్.జగ్గంపేటలో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి వరుపుల పూల మాలను వేసి, ఆయన స్మృతికి ఘనంగా నివాళులు అర్పించారు. తమకు మాత్రం తమకు ఇండ్ల నిర్మాణ పధకాలను మంజూరు చేయాలని వరుపులకు విజ్ఞప్తి చేశారు. దీనికి వరుపుల సానుకూలంగా స్పందించారు. మన ప్రభుత్వం ఈ 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా అధికారంలోకి వచ్చాక మీకు తప్పకుండా ప్రభుత్వ నిధులను మంజూరు చేయిస్తా నన్నారు. తాను మూడో సారి ఎమ్మెల్యే అభ్యర్థిగానూ, కాకినాడ ఎంపీ అభ్యర్థిగా చలమలశెట్టి సునీల్ నాలుగో సారి పోటీ చేస్తున్నామని, మమ్మల్ని ఇద్దరినీ, రాష్ట్రంలో మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను, గెలిపించాలని, అందుకు ఓటర్లంతా ఫ్యాన్ గుర్తుపై రెండు వేర్వేరు ఓట్లను వేయాలని ప్రజలను వరుపుల కోరారు. మళ్ళీ జగనన్న సంక్షేమ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే మీ అందరి ఆశీస్సులు, ఆశీర్వాదమే మాకు జయమని, మీ సమస్యలన్నీ పరిష్కారించే భాధ్యత మాదని ఈ రెండు గ్రామాల్లోనూ ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు హామీ ఇచ్చారు. ప్రతీ ఇంటికీ వెళ్ళి పార్టీ ప్రచార కరపత్రాలను వరుపుల పంచారు. ప్రచారంలో కొంత మంది పార్టీలో చేరారు. అలాగే శంఖవరంలోని మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ స్వగృహంలో ఎంపీపీ పర్వత రాజబాబు సమక్షంలో మరి కొంతమంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వాడ్రేవు వెంకటాపురం, ఎస్.జగ్గంపేట గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్న అందిరికీ శంఖవరంలో బాపనమ్మ ఇంటి వద్ద ఎంపీపీ రాజబాబు మధ్యాహ్నం విందును ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఈగల అప్పారావు, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ విభాగం కార్యదర్శి డాక్టర్ యడ్ల సత్యనారాయణ, అన్నవరం ఉప సర్పంచ్ బెబ్బులి వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

### అనపర్తి నియోజకవర్గ ఎన్ డి ఏ

## కూటమి బిజెపి అభ్యర్థిగా శివ రామ కృష్ణంరాజు



**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్**
ఈ రోజు బీజేపి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ కి చెందిన అభ్యర్థుల జాబితాలో అనపర్తి నియోజకవర్గం నుండి బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంకు చెందిన మాజీ సైనికుడు ములగపాటి శివరామకృష్ణ%శీ%రాజు ను ప్రకటించడం జరిగింది. దీనిపై బీజేపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈయన1982 నుండి బిజెపి పార్టీ సభ్యుడుగా కొనసాగుతూ అనేక స్థాయిలలో పనిచేసారు. చిన్నప్పటి నుండి బిజెపి సిద్ధాంతాలను వంటబట్టించుకున్న శివరామకృష్ణం రాజు ఒక్కడే సంతానం అయినప్పటికీ భారత సైన్యంలో చేరి దాదాపు 9 రాష్ట్రాలలో మిలిటరీ ఇంటలిజెన్స్ విభాగంలో 16 సంవత్సరాలు వివిధ స్థాయిలలో పనిచేసారు. చిన్నప్పటి నుండి జాతీయతాభావాలు, రాజకీయ చతురత నరనరాన వంటబట్టించుకున్న కృష్ణంరాజు తండ్రి అనారోగ్య కారణాల రీత్యా సైన్యం నుండి పదవీ విరమణ తీసుకొన్న తరువాత %=సూ% లో ప్రధార ప్రముఖ్ గా తదనంతరం బీజేపీ లో చేరి మండల అధ్యక్షుడిగా, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా, జిల్లా మీడియా ప్యానలిస్ట్ గా అంచలంచలుగా ఎదిగి గత రెండు సంవత్సరాల నుండి అనపర్తి నియోజకవర్గ కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్టీని రాజమండ్రి పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో కన్నా సమర్ధంగా ప్రజల వద్దకు తీసుకొని వెళ్ళడానికి మన మోడీ మన గ్రామం వంటి కార్యక్రమాలతో పార్టీని గడప గడపకు చేరేలా కార్యక్రమం నిర్వహించి పార్టీ ని రెండంకెల సంఖ్య నుండి మూడంకెల సంఖ్య వరకు పెంచి అధిష్టానంలో మంచి పట్టు సాధించారు. పార్టీ సిద్ధాంతం, సంస్థాగత నిర్మాణం పట్ల మంచి అవగాహన వాక్పటిమతో అనతి కాలంలోనే రాజకీయాలలో మెరిసారు. ఆయన మాట్లాడుతూ నాలాంటి ఒక సామాన్య వ్యక్తికి బీజేపి పార్టీ టికెట్ కేటాయించడం నియోజకవర్గ ఎన్నికల చరిత్రలో ఒక మైలురాయి అని, ఇది అనపర్తి నియోజకవర్గ పేద, సామాన్య ప్రజల విజయమని అన్నారు. త్వరలోనే కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన నియోజకవర్గ నేతలను కలిసి అందరి సహకారంతో అనపర్తి లో బీజేపి జండా ఎగురవేసి కేంద్రం, రాష్ట్రం, నియోజకవర్గంలో ట్రిపుల్ ఇంజిన్ అభివృద్ధిని అనపర్తి నియోజకవర్గ ప్రజలకు రుచి చూపిస్తామని అన్నారు. అనపర్తి లో బీజేపి జెండా ఎగరడం ఖాయమని ప్రజలు తన పై చూపిస్తున్న ప్రేమ అభిమానాలు అందుకు నిదర్శనమని అన్నారు.

# 85సం, దాటిన ప్రతీ ఒక్కరూ "ఓట్ ఫ్రం హెూమ్"ని వినియోగించుకోవాలి..



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఓట్ ఫ్ర%శీ% హెూమ్ కు ఎన్నికల కమిషన్ నూతన ఒరవడికి నాంది పలికిందని కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డా. కృతికా శు క్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించు
కోవడంలో ఉన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి సౌకర్యార్థం ఇంటి వద్ద నుంచే ఓటు వేసేలా ఎన్నికల సంఘం ఓట్ ఫ్ర%శీ% హెూమ్ నూతన
ఒరవడికి నాంది పలికిందని కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డా. కృతికా శు క్లా తెలిపారు.

ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంపొందించే దిశగా ఈ యొక్క నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు .మొబైల్ వాహనం సాయంతో ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగంచు కోనే అవకాశం 85 ఏళ్ల పైబడిన వృద్ధులకు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు లభించిందన్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకోవాలంటే ఇప్పటి వరకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి క్యూ లైన్ లో నిలబడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఓటు వేయాల్సి ఉండేదన్నారు. వీరి సౌలభ్యం కోసం ఇంటి వద్ద నుండే ఓటు వేసేలా భారత ఎన్నికల సంఘం చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.వీరి వద్దకే మొబైల్ వాహనాన్ని పంపి ఓటు వేసి కొత్త విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. వృద్ధులు, దివ్యాంగు లకు ఇబ్బంది లేకుండా చూడట%శీ%తో పాటుగా ఎన్నికల సంఘం ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా ముందడుగు వేసిందన్నారు.

85 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగు లు ఓటు హక్కును వినియోగించు కొనేలా అవకాశాన్ని కల్పిస్తూ పోలింగ్ శాతం పె%శీ%పే లక్ష్యంతో ఈ ఎన్నికల నుంచి హెూమ్ ఓటింగ్ విధానాన్ని ఎన్నికల సంఘం అమలు చేస్తోందన్నారు. సాధారణంగా ఎన్నికల సమయంలో వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కుటుంబ సభ్యులు మోసుకుంటూ పోలింగ్ కేంద్రాలకు తీసుకువస్తూ ఉంటారన్నారు. పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్ సదుపాయం ఉన్నప్పటికీ ఇంటి నుండి కేంద్రానికి తీసుకొచ్చేటప్పుడు వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొనే ఇబ్బందులు వర్ణనా తీతమన్నారు. వీరిని తీసుకు రాలేని పరిస్థితిలో చాలామంది ఓటు హక్కును వినియోగించుకోలేక పోతు న్నారని అటువంటి వారి కోసం ఓట్ ఫ్రమ్ హెూమ్ ప్రక్రియ ఎంతగానో ఉపకరి స్తుందన్నారు. పోలింగ్ శాతం పె%శీ%చే లక్ష్య%శీ%తో నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు దివ్యాంగులు కొరకు ఎన్నికల కమిషన్ ఈ నూతన విధా నాన్ని అమలులోనికి తెచ్చిందని దీంతో వారి వెతలు తీరనున్నాయని. 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉండి సదరమ్ ధ్రువపత్రం కలిగి నడవలేని స్థితిలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకు నేందుకు అవకాశాలు మెరుగు పడ్డాయన్నారు. నూతన మొబైల్ ఓటింగ్ వాహనం వారి ఇంటి వరకు వెళ్తుందని ఫోస్టల్ బ్యాలెట్ తరహాలోనే హెూ%శీ% ఓటింగ్ కు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని. తొలుతగా వీరిని బూత్ లెవెల్ అధికారులు గుర్తిస్తారన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నడవలేని స్థితిలో కేంద్రానికి రాలేని ఓటర్లను గుర్తించి పార%శీ%-12 డి ద్వారా ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి దరఖాస్తు చేయాలని వాటిని పరిశీలించిన అనంతరం హెూమ్ ఓటింగ్ అర్హులైన వారి జాబితా రూపొందించి ఏ రోజు ఓటింగ్ వేయాలో వారికి అధికారులు ముందస్తుగా సమాచారం ఇస్తారని, ఆ రోజున బ్యాలెట్ పేపర్ పై రహస్య ఓటింగ్కు ఏర్పాట్లు చేస్తారని ఓటు వేసిన పిదప సీలు వేసిన బ్యాలెట్ పత్రాలను మండల తాసిల్దార్ కార్యా లయం ద్వారా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి తరలిస్తారన్నారు. ఈ ప్రక్రియ అంతటిని వీడియో ద్వారా చిత్రీకరిస్తారన్నారు.

హెూం ఓటింగ్ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ధరఖా స్తులు స్వీకరిస్తారన్నారు. జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతానికి అధికార యంత్రాంగ%శీ% నిర్దిష్టమైన ఏర్పాట్లు చేస్తోందన్నారు . ఎన్నికల కమిషన్ నూతనంగా తీసుకున్న హెూం ఓటింగ్ నిర్ణయంతో వృద్ధులు, దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటు వేయాలని ఉన్న వారిని తీసుకొని వెళ్లి తీసుకురా వటం కుటుంబీకులు భారంగా బావిస్తుంటారని అంతేకాకుండా వృద్ధులు ఇబ్బందులు పడి ఓటు వేయాలా అనే భావన లోనూ కుటుంబీకులు ఉంటారని, ఈ నిర్ణయంతో పోలింగ్ శాతం తప్పనిసరిగా పెరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో 85 సంవత్సరాల పైబడిన వారు 7593 మంది ఉన్నారని అందులో 2966 మంది పురుషులు, 4627 మంది స్త్రీలు ఉన్నారని, అదేవిధంగా జిల్లా లో దివ్యాంగులు 18,602 మంది ఓటర్లు ఉన్నారని అందులో 11,161 మంది పురుషులు, 740 మంది స్త్రీలు,1 థర్డ్ జెండర్ ఉన్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా తుని నియోజకవర్గంలో 85 సంవత్సరాల పైబడిన 299 మంది పురుషులు, 617 మంది స్త్రీలు మొత్తం 916 మంది ఉన్నారని, దివ్యాంగులు 1594 మంది పురుషులు, 1044 మంది స్త్రీలు మొత్తం 2638 మంది ఉన్నారని, ప్రత్తిపాడు నియోజకవర్గంలో 85 సంవత్సరాలు పైబడిన వాళ్లు 316 మంది పురుషులు, 685 మంది స్త్రీలు మొత్తం 1001 మంది ఉన్నారని, దివ్యాంగులు 1543 మంది పురుషులు,954 మంది స్త్రీలు మొత్తం 2497 మంది ఉన్నారని, పిఠాపురం నియోజకవర్గంలో 85 సంవత్సరాలు దాటిన వాళ్ళు 301 మంది పురుషులు, 545 మంది స్త్రీలు మొత్తం 846 మంది ఉన్నారని, దివ్యాంగులు 1723 మంది పురుషులు 1015 మంది స్త్రీలు మొత్తం 2738 మంది ఉన్నారని కలెక్టర్ తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం లో 85 సంవత్సరాలు దాటిన వాళ్ళు 795 మంది పురుషులు, 872 మంది స్త్రీలు మొత్తం 1667 మంది ఉన్నారని, దివ్యాంగులు 1347 మంది పురుషులు, 905 మంది స్త్రీలు మొత్తం 2252 మంది ఉన్నారని , పెద్దాపురం నియోజకవర్గంలో 85 సంవత్సరాలు దాటిన వారు 355 మంది పురుషులు, 584 మంది స్త్రీలు మొత్తం 939 మంది ఉన్నారని ,దివ్యాంగులు 1671 మంది పురుషులు, 1338 మంది స్త్రీలు మొత్తం3009 మంది ఉన్నారన్నారు

## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు సాత్విక్ పయనం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
హిమాచల్ ప్రదేశ్ లో జరిగే టీమ్ చెస్ పోటీలకు సాత్విక్ పయనం : గత జనవరిలో విజయనగరం లో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెస్ పోటీల ద్వారా జాతీయ టీమ్ చెస్ చాంపియన్ షిప్ కు ఎంపికైన సాత్విక్ నేడు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రములోని దర్మశాలలో జరిగే పోటీలకు బయలుదేరాడు. అమలాపురం విక్టరి అకాడమి లో గత ఎనిమిది సంవత్సరములు గా శిక్షణ పొందుతూ జాతీయస్థాయి చెస్ పోటీలలో మన రాష్ట్రం తరపున ఇంతవరకు తొమ్మిది సార్లు పాల్గొన్నాడు. ఈ సందర్భంగా విక్టరి అకాడమి ప్రిన్సిపల్ తాడి వెంకట సురేష్ మరియు ఇతర చెస్ ప్రతినిధులు సాత్విక్ ను అభినందించారు.

## వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని ప్రజలంతా ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు

**కొండబాబు**



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడి, జగన్ రెడ్డి గ్యాంగ్ను ఆంధ్ర రాష్ట్రం నుండి తరిమికొట్టడానికి ప్రజలంతా ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వనమాడి కొండబాబు బుధవారం స్థానిక 5 వ డివిజన్ పేర్రాజుపేట ప్రాంతం నందు పర్యటించి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మోసపూరిత మాయమాటలతో అధికారులకు వచ్చి ఐదేళ్ల కాలంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలను పీడించుకుతింటోన్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని, వైసీపీ రౌడీ మూకాల్ని తరిమికొట్టడానికి ప్రజలంతా ఎప్పుడో సిద్ధంగా ఉంటే ఐదేళ్ల తర్వాత నేడు మేమంతా సిద్ధమంటూ వైసీపీ నాయకులు ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసపూరిత మాయమాటలతో మరొక్కసారి మోసం చేయడానికి మరల వస్తున్నారని, జగన్ రెడ్డి మాటలు వినే పరిస్థితిలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు లేరని, జగన్ పాలన మొత్తంలో వైసీపీ తమ నాయకుల స్వార్థ ప్రయోజనాలు చూసుకున్నారు తప్ప నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు చేపట్టలేదని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి తప్ప వైసిపి ఐదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి శూన్యమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కాకినాడ నగరంలో స్మార్ట్ సిటీ, అమృత్ పథకం ద్వారా ఇంటింటికి ఉచిత కులాయి, టిడ్కో ఇళ్లు నిర్మాణం చేపట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, అదే బాటలో ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రాన్ని అన్ని విధాలా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు నర్వ చంద్రశేఖర్, దేవు జయలక్ష్మి, వీరంరెడ్డి వెంకట్ లక్ష్మి, వల్లపు చిన్నారి, అంబటి చిన్న, ఏడిద శ్రీను, వానపల్లి పోలీస్, కొల్లు కుమారి, ఒమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సంపద సృష్టించే మన ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం

**పేదలను దోచుకునే వైసీపీని ఇంటికి సాగనంపండి బండారు సత్యానందరావు**



**కొత్తపేట ఆత్రేయపురం మార్చి 27. విశ్వం వాయిస్ న్యూస్**
పేదల సంపదను దోచుకునే వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,భాజపా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు కోరారు.ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మధూర్ తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఈ అయిదేళ్ల జగన్ పాలనలో పన్నులు,అధిక ధరలతో పేదల రక్తం పీల్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హామీలన్నీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.కొత్తపేటలో ప్రకృతి వనరులను దోచుకుని ప్రజల సొమ్మును దోచుకున్నారని అన్నారు.రాష్ట్ర పరిస్థితుల దృశ్యా సంపదను సృష్టించే తెలుగుదేశం, జనసేన,భాజపా ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు.కొత్తపేటలో ప్రకృతి వనరుల దోపిడీ అరికట్టి ప్రజల సొమ్మును కాపాడాలంటే వచ్చే ఎన్నికలలో పార్లమెంట్ అభ్యర్థిగా హరీష్ ను,అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని సత్యానందరావు కోరారు.
హరీష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యిందని ఆరోపించారు.కేంద్రం నుండి వచ్చిన అరకొర నిధులే తప్ప అభివృద్ధి కోసం పోరాడి నిధులు తేలేని పరిస్థితి వుందని అన్నారు.జగన్ ప్రభుత్వం సొంత ప్రయోజనాల కోసమే తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏనాడు కేంద్రాన్ని కోరింది లేదని అన్నారు.వచ్చే ఎన్నికలలో కొత్తపేటలో సత్యనందరావుని, పార్లమెంటులో తనను గెలిపిస్తే ఇరువురం కలసి కొత్తపేటను అభివృద్ధి పథంలో నడిపిస్తామని హరీష్ అన్నారు. ఈకార్యక్రమంలో ఆత్రేయపురం మండల మరియు మెర్లపాలెం గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువత మొదలగువారు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా ముందస్తు కార్యాచరణ

### కమిషనర్ జే.వెంకటరావు వెల్లడి వేసవి జలాశయం సందర్శన



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అవసరమైన ముందస్తు కార్యాచరణను సిద్ధం చేసినట్టు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు చెప్పారు. బుధవారం సాయంత్రం ఆయన సామర్లకోటలోని వేసవి జలాశయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నీటి నిల్వలపై ఆరా తీశారు. రిజర్వాయర్ సామర్థ్యం ఎంత? ప్రస్తుతం నీటి నిల్వలు ఏ మేరకు ఉన్నాయి? ప్రజలకు సమృద్ధిగా నీరందించడానికి తీసుకోవలసిన చర్యలు ఏమిటి వంటి అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా రూ.1.28 కోట్ల వ్యయంతో వేసవి కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. అవసరమైతే అదనపు నీళ్ళ ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీరందిస్తామన్నారు. వేసవి తీవ్రతను బట్టి కొన్ని ముఖ్యప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్ఈ పి.సత్యకుమారి, ఈఈ మాధవి, డిఈ శ్రీనివాస్, ఏఈ సాంబశివరావు తదితరులు ఉన్నారు.

## కౌంటింగ్ సెంటర్లకు పటిష్ట భద్రత

### ఆర్వో జే.వెంకటరావు ఆదేశం

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

కౌంటింగ్ సెంటర్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కాకినాడ సిటీ నియోసజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు ఆదేశించారు. బుధ వారం సాయంత్రం ఆయన జేఎన్ టీయుకే ఆవరణలోని సివిల్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శిం చారు. అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించి అధికా రులకు సూచనలు ఇచ్చారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతోపాటు ఓట్ల లెక్కింపునకు భద్రతతో సహా ఇతర ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అంతకు ముందు మెక్లారిన్ స్కూల్ ఆవరణలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న స్ట్రాంగ్‌రూమ్‌కు అదనంగా మరో రెండు అదనపు స్ట్రాంగ్‌రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఏఆర్వో దొర, ఎలక్షన్ డిటి సీతాపతిరావు, ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, ఏఈ రమేష్‌బాబు, సర్వేయర్ ఆచార్యులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.



## జనసేన పార్టీ పై ఉన్న అభిమానంతో లౌడ్ స్పీకర్ మరియు మౌత్ బహుకరించిన చిన్నబాబు



**కరప:( నడకుదురు ): విశ్వం వాయిస్ న్యూస్**

కరప మండలం నడకుదురు గ్రామం, మెయిన్ రోడ్ లో ఉన్నజనసేన పార్టీ కార్యాలయంలో, పెద్దాపురపాడు గ్రామానికి చెందిన చిన్న బాబు జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరియు కాకినాడ రూరల్ జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ పై ఉన్న అభిమానంతో, లౌడ్ స్పీకర్ మరియు మౌత్ మెండు గోవిందు కి నానాజీ గారి తనయుడు సందీప్ ద్వారా అందించి జనసేన పార్టీకి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నా మెండు గోవిందు పార్టీకి మరింత సేవ చేసి నానాజీ గారి గెలుపుకి ముఖ్యపాత్ర పోషించాలని, రూరల్లో జనసేన అభ్యర్థి నానాజీ కి 60,వేల పైచిలుకు మెజార్టీ రప్పించాలని, ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి, గాజుగ్లాస్ గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థించి నానాజీ గెలుపుకి ప్రతి ఒక్కరూ పాటుపడాలని చినబాబు మెండు గోవింద్ కి సూచించారు, దీనిపై యువ నాయకులు మెండు గోవిందుమాట్లాడుతూ మీరుచేసిన ఈ సహాయంకి మా నడకుదురు జనసేన కుటుంబ సభ్యులు అందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, గొల్లపల్లి శేఖర్, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు బిరుద భాస్కర్ తమ్మయ్య, సీనియర్ నాయకులు శివయ్య, మెండు గోవిందు, పడాల ఈశ్వర్ రావు, సూరిబాబు, మాజీ వార్డు మెంబెర్ యేసు రాజు,ఇనకోటి సూరిబాబు, ముమ్మిడి సత్య, ఐరెడ్డి నాని, వీరబాబు మరియుములకల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు

## ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

నాటక సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి సమాజంపైన ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను. బొమ్మూరు కొత్తపేటలో ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షులు అద్దంకి రాజా యోనా ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను విచ్చేశారు, విశిష్ట అతిధిగా వైస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెయ్యల రాజేష్ విచ్చేసి త్యాగరాజు రంగస్థల నటుడుగా చేసిన సేవలను కొనియాడారు. యెనుముల త్యాగరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమ అనంతరం వైస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు పెయ్యల రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేకును కట్ చేసి రాజేష్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్సార్ సీపీ నాయకులు దాకే శ్రీనివా సరావు, కాకులపాటికుమార్, బూసికృష్ణ, రాజేష్ యువసేన పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ ల వద్ద నిరంతర నిఘాను కొనసాగిస్తున్నట్లు

## జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా వెల్లడి

**అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్**

బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 26 జిల్లాల కలెక్టర్లతో ఫారం పెండెన్సీ,, సి విజిల్ ద్వారా కోడు ఉల్లంఘన పై అందిన ఫిర్యాదుల పరిష్కార సరళి సువిధ ద్వారా అందిన దరఖాస్తు లకు అనుమతులు మంజూరు కంట్రోల్ రూమ్ పనితీరు, ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్ వ్యవస్థ పనితీరు ఇత్యాది అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అక్రమ మద్యం, డబ్బు గుర్తిస్తే తక్షణమే చర్యలు తగు చర్యలు నిబంధనల మేరకు చేపట్టి ఆ యొక్క నివేదికలను సత్వరమే సమర్పించాలని ఆదేశిం చారు. సాధారణ ఎన్నికల నేపథ్యం లో మద్యం, డబ్బు, విలువైన వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన చెక్పో స్టుల వద్ద నిరంతర నిఘా ఉంచాలని ఆయన స్పష్టం చేశారు రిటర్నింగ్ అధికారులు చెక్పోస్టుల వద్ద కార్యకలాపాలను పరిశీలించి పటిష్ట నిఘాకు అనుస రించాల్సిన వ్యూహాలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేయా లన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవా లని, ఇంటినుండే ఓటింగ్ విధానానికి సంబంధించి 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు నిజంగా నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులను పోలింగ్ కేంద్రాల వారిగా ప్రాథమికంగా గుర్తించి నివేదిక సమర్పించాలని ఆదేశం చారు సి విజిల్ యాప్ జిల్లా స్థాయి కాల్ సెంటర్ లలో కోడ్ ఉల్లంఘ నలు తదితరాల పై వస్తున్న ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలు సత్వరమే స్పందించి, సత్వర విచారణ చేపట్టి నాణ్యతతో పరిష్కరించాలని తెలిపారు. పరిష్కారానికి సంబందించిన వివరాలను ఫిర్యాదు దారునికి తెలియజేయాలన్నారు.. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో వస్తున్న ప్రతికూల వార్తల పర్యవేక్ష ణకు ప్రత్యేక బృందాలు పనిచేస్తు న్నాయన్నారు. సీజర్స్ మేనేజ్ మెంట్ వ్యవస్థ, పకడ్బందీగా పని చేసే విధంగా ఆర్వోలు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్న ఎవరు కూడా రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొనరాదన్నారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక డ్బందీగా అమలు చేయడాన్ని అధికారులు బాధ్యతగా తీసుకోవా లన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో రాజకీయ పార్టీల హెరీర్డింగ్స్, పోస్టర్లు, బ్యానర్లు, ఫొటోలు, లోగోలు ఉండడానికి వీలులేదన్నారు. ప్రయివేటు భవనాలపై కూడా గోడలపై రాతలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఉండరాదన్నారు. జిల్లాలో కేవలం బ్లూ కలర్ రంగు మాత్రమే వేసిన ప్రభుత్వ భవనా లను, ఓవర్ హెడ్ ట్యాంకులు కోడ్ ఉల్లంఘన కింద పరిగణించరాదని ఆయన స్పష్టం చేశారు



రిటర్నింగ్ అధికారులు, ఎంసిసి టీమ్స్ ఎంసిసి అమలుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంబంధిత అధికారులు ఎంసీసీ అమలుపై ప్రతిరోజూ పరిశీలన చేస్తూ ఉండా లన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా జాయింట్ ఎస్ నుపూర్ అజయ్, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ఎస్ సుధా సాగర్, జి కేశవర్ధన్ రెడ్డి, మదన్ మోహన్ రావు, డి ఎల్లారావ్, ఎస్ వి వి సత్యనారాయణ, పార్లమెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి ఎం ఝాన్సీ రాణి, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ టీ వైద్యనాథ్ శర్మ ఏవో సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఫోన్ కాల్ పై సమగ్ర విచారణ చేయాలి..

**- ఇది పక్కాగా ప్రతిపక్ష కుట్రే - నా పేరు వాడాడు కాబట్టి ఎస్పీకి ఫిర్యాదు చేశా**

**- సమగ్ర దర్యాప్తు జరిపి ఎవరు మాట్లాడారు, ఎక్కడి నుంచి వచ్చిందో ఆరా తీయాలి.. మీడియాతో రాజమండ్రి ఎంపీ భరత్..**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

నన్ను ఎదుర్కొనే సత్తా లేక ఇటువంటి నెగిటివ్ క్యాంపైన్ ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చేస్తున్నాడనేది నగర ప్రజలందరికీ తెలుసునని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. బుధవారం ఆయనను కలిసిన మీడియా... రాజమండ్రి నగరం వంకాయల వారి వీధిలో బ్రాహ్మణ దంపతులకు ఫోన్ చేసి సీఎం జగన్ ప్రియ శిష్యుడనని బెదిరించిన సంఘటనపై స్పందన కోరారు. దీనిపై ఎంపీ భరత్ తీవ్రంగా స్పందించారు. తమ పార్టీని, తమ నాయకుడి పేరు, తన పేరు ఈ ఫిర్యాదులో ప్రధానంగా పేర్కొనడం వల్ల తాను ఎస్పీకి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అసలు ఆ దంపతులకు ఫోన్ కాల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు మాట్లాడారు, ఏమి మాట్లాడారు, ఏమని బెదిరించారు, ఫోన్ కాల్ డిటైల్స్ తదితర వివరాలపై సమగ్ర విచారణ చేయాలని పోలీసు శాఖను కోరినట్లు తెలిపారు. ఈ మొత్తం ఎపిసోడ్ వెనుక ఎవరెవరి పాత్ర ఉందనే విషయంపై తనకైతే పలు అనుమానాలు ఉన్నాయని అన్నారు. టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసు తనపై బురద జల్లే పని తప్పిస్తే, ప్రత్యేకంగా నగరంలో అతని కుటుంబం చేసిన అభివృద్ధి చెప్పుకోవడానికి ఒక్కటి కూడా లేదన్నారు. దీంతో బకెట్ల కొద్దీ బురద పట్టుకుని ఎలా తనపై వేయాలి, ప్రజల్లో ఎలా చులకన చేయాలనే కుట్రలు, కుతంత్రాలతో ఉన్నాడన్నారు. నగరంలో బ్రాహ్మణులు, మర్వాడీలంతా తనకు పక్కా మద్దతు ఇస్తున్నారని, వారిలో తనపై వ్యతిరేకత తీసుకు వచ్చేందుకు ఇటువంటి పనికి మాలిన ట్రిక్స్ ప్లే చేస్తున్నాడన్నారు. రాజమండ్రి నగరంలో 16 సంవత్సరాలు ఆదిరెడ్డి కుటుంబం మేయర్ గా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్యేగా రాజకీయ అధికారం చెలాయించారు..ఏమి అభివృద్ధి చేశారంటే చెప్పలేరు. ఏ ఒక్కరికైనా మేలు చేశారంటే చెప్పలేరన్నారు. నేను ఎంపీగా ఏమి అభివృద్ధి చేశానో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు..నగరాన్ని చూస్తే ఎవరికైనా కళ్ళకు కట్టినట్లు కనబడుతుందన్నారు. ప్రజాభిమానం తనకుందనే ఈర్ష్య, అసూయ, కడుపు మంటతో రోజుకో అపవాదు, రోజుకో డ్రామాతో ప్రజలను నమ్మించడానికి తెగ హైరానా పడుతున్నాడని ఆదిరెడ్డి వాసుపై ఎంపీ భరత్ నిప్పులు చెరిగారు. ఏదైనా మన మంచికే అనుకుంటున్నానని..అందుకే ఈ బెదిరింపు ఫోన్ కాల్ పై సమగ్ర దర్యాప్తు చేయమని పోలీసు శాఖ ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు. నగరంలో వంకాయల వారి వీధిలో బ్రాహ్మణ దంపతులకు ఫోన్ చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడవద్దని ఫోన్ చేయాల్సిన అవసరం ఎవరికి ఉంటుందని ప్రశ్నించారు. పత్రికలలో వచ్చిన కథనాలు చదివితే.. ప్రజలను అమాయకులను చేయడానికి ఇలా చెత్త రాజకీయాలు చేయడం అవసరమా అనిపించిందన్నారు. తన వద్దకు ఎంతో మంది ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసు చర్యల వల్ల ఆర్థికంగా, మానసికంగా నలిగిపోయిన వారు వచ్చారని, తమ ఆవేదనలు చెప్పుకున్నారన్నారు. అటువంటి వీడియోలు రిలీజ్ చేయాలంటే చాలా ఉన్నాయన్నారు. కానీ ఆరోగ్యకరమైన రాజకీయాలు, ప్రజలకు మంచి చేసే విధంగా, నగరం అభివృద్ధి చెందే విధంగా చేయాలన్నదే తన ఉద్దేశం అన్నారు. సాటి మనుషులను బెదిరించి, భయభ్రాంతులకు గురి చేయడం తమ కుటుంబ సంస్కృతి కాదన్నారు. ఫోన్ సంభాషణలో రెండు సార్లు తన పేరు ఆ అగంతకుడు ఉపయోగించినట్లు వాసు మీడియా వద్ద ప్రస్తావించడం వల్ల.. సీరియస్ గానే ఈ



విషయాన్ని తాను తీసుకుంటున్నట్టు ఎంపీ భరత్ తెలిపారు. అందుకే అన్ని కోణాలలో సమగ్ర దర్యాప్తునకు పోలీసు శాఖ ఉన్నతాధికారులను కోరినట్లు ఎంపీ భరత్ తెలిపారు. అదే విధంగా అభివృద్ధి పనుల్లో తాను 25 శాతం కమీషన్లు తీసుకుంటున్నానని మీడియా ద్వారా, కరపత్రాల ద్వారా ఆదిరెడ్డి వాసు రకరకాలుగా నిరాధార ఆరోపణలు చేశాడన్నారు. ఇందుకు సంబంధించి వాసుపై రూ.10 కోట్లు పరువు నష్టం దావా వేసినట్లు తెలిపారు. పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్టు ఎంపీ భరత్ తెలిపారు. ఎవరు తనపై నిరాధారమైన ఆరోపణలు చేసినా చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు నిర్ణయించుకున్నట్టు ఎంపీ భరత్ తెలిపారు. కమీషన్లకు కక్కుర్తి పడే నైజాం తనకూ తన కుటుంబానికీ లేదన్నారు. పుట్టి పెరిగిన గడ్డకు మంచి చేయాలనే తపన తప్ప మరొక ధ్యాస లేదన్నారు. ప్రజలకు తానేమిటో తెలుసునని, వారి ఆశీస్సులు ఉన్నంత వరకూ రాజమండ్రి నగర అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కష్టపడతానని చెప్పారు.

# ఎంపీ భరత్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఎంపీ భరత్ రామ్ కి స్మగ్లింగ్ బ్యాచ్ తో కూడా సంబంధాలున్నా యని రాజమండ్రి సిటీ ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆరోపించారు. బుధవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టులో కస్టమ్స్ అధికారులకు రెండు కోట్ల రూపాయల విలువైన బంగారంతో పట్టుబడిన నరేష్ కుమార్ జైన్ తో భరత్ కి సంబంధాలున్నాయ ని పేర్కొన్నారు. భరత్ తో కల్సి నరేష్ కుమార్ జైన్ తిరుగుతున్న ఫోటోలను ఈసందర్భంగా ఆయన ప్రస్తావించారు. గత నవంబర్ 4న కస్టమ్స్ అధికారులు పట్టుకున్న బంగారం గురించి వాకబు చేస్తే, మహారాష్ట్రకు చెందిన గౌతమ్ కుమార్, ఏపీకి చెందిన నరేష్ కుమార్ జైన్ ముద్దాయిలుగా తేల్చారని ఆయన పేర్కొన్నారు. 5వేల 198గ్రాముల బంగారం పట్టుబడినట్లు, దీని విలువ 2కోట్ల 81లక్షల 25వేల 573 రూపాయలుంటుందని అధికారులు అంచనా వేశారని ఆదిరెడ్డి వాసు ఈ కేసు గురించి చదివి విన్పిస్తూ, నవంబర్ నెలలో జరిగిన ఈ సంఘటనను గోప్యంగా ఉంచారని వాపోయారు. స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడి అరెస్టైన ఇలాంటి వ్యక్తులను పక్కన పెట్టుకుని తిరుగుతూ సువర్ణ వర్తక సంఘం వారి దగ్గరకి తీసుకెళ్తూ మెయిన్ రోడ్డులో భరత్ ప్రచారం సాగిస్తున్నాడని విమర్శించారు. గతంలో భరత్ నిర్వహించిన ఐశ్వర్య జ్యుయలర్స్ వ్యాపారాన్ని మూసెయ్యడం చూస్తుంటే, ఇలాంటి స్మగ్లింగ్ సంబంధాలు ఉన్నాయా అనే అనుమానం కలుగుతోందన్నారు.ఈ వివరాలు తెలుగుదేశం పార్టీ వాళ్ళు ఇవ్వలేదని ఇలాంటి వ్యక్తులతో తిరిగితే ఎంత ప్రమాదమో గుర్తించి మీ పార్టీ వాళ్లే ఇచ్చారని ఆదిరెడ్డి వాసు అన్నారు. ఇన్నాళ్లు బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ తో సంబంధాలున్నాయని అనుకున్నామని, ఈ మధ్యనే ఎంపీ పక్కనే ఉండే ఓ రౌడీషీటర్ వైసిపి మహిళలకు ఫోన్ చేసి పొడిచేస్తానని బెదిరించడంతో పొడిచేసే బ్యాచ్ తో కూడా సంబంధాలు న్నాయని తేలిందని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. తాజాగా తమ మానాన వారు వ్యాపారం చేసుకుంటున్న ఒరిస్సా బ్రాహ్మణులు, మార్వాడీలను గుద్ది చంపేస్తాం అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకరు పోన్‌లో బెదిరించారని ఆదిరెడ్డి వాసు వాపోయారు. నేను జగన్ మోహన్‌రెడ్డి శిష్యుడిని, వైఎస్సార్ సీపీ నాయకులం మేము, ఈ రాష్ట్రాన్ని 70 ఏళ్లు మా రెడ్లే పాలిస్తారు,పక్క రాష్ట్రం నుంచి వచ్చిన మిమ్మల్లి తరమి కొడతాం, మేము చెప్పించి వినకపోతే తొక్కేస్తాం అంటూ బెదిరించారని తెలిపారు.ఇది చూసాక తరిమేసే బ్యాచ్ తో కూడా ఎంపీ భరత్ రామ్ కి సంబంధాలున్నాయని తేలిందన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీని కల్సి పిర్యాదు చేస్తామని గుర్తుచేశారు. అసలు పార్టీలో ఒక వ్యక్తి తప్పు చేసినట్లు తేలితే, తక్షణమే అతడిని సస్పెండ్ చేయడం క్రమశిక్షణ గల తెలుగుదేశం పార్టీ నైజమని ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. తెలిసి చేసినా, తెలియక చేసినా, స్నేహం కోసం చేసినా సరే తమ పార్టీ ఉపేక్షించబోదని ఆయన అన్నారు. ఇది ఉన్నత విలువలు గల రాజకీయాలకు నిదర్శనమన్నారు.అయితే తప్పు చేసినవాళ్లను భరత్ పక్కన పెట్టుకుని తిరగడం చూస్తుంటే, ఈ రాజమండ్రిని ఏదోవిధంగా ఇబ్బంది పెట్టాలని భావిస్తున్నట్లు అర్థం అవుతోందని ఆందోళన వ్యక్తంచేసారు. అంతెందుకు, మహిళలను పొడిచేస్తానని బెదిరిస్తే ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఆయన నిలదీశారు. ప్రజలు ఈ విషయాలను గమనిస్తున్నారని తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.



## వైకాపా నాయకుల అహంకార ధోరణి మితిమీరింది

### ఓటరు దేవుళ్లను అవమానించడం తగదు తెదేపా,జనసేన, భాజపా ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు



**కొత్తపేట ఆలమూరు మార్చి 27. విశ్వం వాయిస్ న్యూస్.**

ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటర్లను దేవుళ్ళుగా పిలిచే సంస్కృతి ఉందని, వారిని అవమానించడం తగదని కొత్తపేట నియోజకవర్గ తెదేపా, జనసేన,భాజపా ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. చేసిన అభివృద్ధి పనులు చెప్పుకొని, చెయ్యాలనుకుంటున్న అభివృద్ధి పనులు చెప్పుకొని ఓట్లు అడగడం సమంజసమని అంతేకానీ ఓటర్లను అవమానించినట్లుగా మాట్లాడడం, కుక్కల్లా విశ్వాసం చూపాలని వ్యాఖ్యానించడం హేయాతి హేయమని ఆయన అన్నారు. చింతలూరు గ్రామంలోని కొత్త కాలనీలో నివాసం ఉంటున్న బొడ్డు మాణిక్యం అనే మహిళ ఇంటికి తెలుగుదేశం పార్టీ మహాశక్తి స్టిక్కర్ అతికించి ఉన్న కారణంగా నాలుగు రోజుల క్రితం స్థానిక వైకాపా నాయకుడు నామాల శ్రీనివాస్ ఆమెను దుర్భాషలాడడం తగదని బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.ఆమె భర్తతో బండారు సత్యానందరావు ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగంలో ఏ పార్టీ వారికైనా ప్రజల వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థించే అవకాశం ఉందని, తెలుగుదేశం పార్టీ స్టిక్కర్ ని పేద చల్లితే అలాగే ఉంచుతావా అంటూ ఒక మాజీ ముఖ్యమంత్రి ఫోటోతో, రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేసిన పార్టీ స్టిక్కర్ మీకు పేదలాగ కనపడుతుందా? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వైకాపా నాయకుల అహంకార ధోరణి మితిమీరిందని, అందుకే ప్రజల్లో వారిపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు. ఇదే కాలనీ సమీపంలో ఉన్న 9 ఇళ్లకు తెలుగుదేశం పార్టీ పట్టాలు ఇచ్చిందన్న కారణంతో మంచినీటి సౌకర్యాన్ని కల్పించకుండా అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారని తెలిసిందని, ప్రజాధనంతో ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడతాయని వాటిని కొనసాగించాలి కానీ కక్ష సాధింపు చర్యలతో అడ్డుకోవడం తగదని, వైకాపా నాయకులు ఇదే రీతిన ప్రజల్ని ఇబ్బందులు పెడితే ప్రజా వ్యతిరేకతలో కొట్టుకుపోతారని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దండంగి మమత, పెద్దింటి మంజుల, వైట్ల శేషుబాబు, బుంగ శ్రీను, దండంగి రామారావు, చింతలూరు ఫణీంద్ర కుమార్, జనసేన నాయకుడు దేశభక్తుల సత్యనారాయణ, భాజపా నాయకుడు బలుసు శ్రీనివాస్ తెలుగుదేశం యువత, నాయకులు పాల్గొన్నారు.

## మెగా పవర్ స్టార్ రాంచరణ్ తేజ్ పుట్టినరోజు వేడుకలు



**కొత్తపేట మార్చి 27. విశ్వం వాయిస్ న్యూస్.**

మండలవైడ్ రాంచరణ్ తేజ్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ గాది దుర్గానాయుడు ఆధ్వర్యంలో మెగా పవర్ స్టార్ రాంచరణ్ తేజ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి ముందుగా ఫ్యాన్స్ అందరూ పాతబస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువనాయకులు బండారు సంజీవ్ విచ్చేసి కేక్ కట్ చేసి అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా ప్రెసిడెంట్ దుర్గానాయుడు మాట్లాడుతూ మెగా ఫ్యామిలీ నుండి వచ్చి తండ్రికి తగ్గ తనయుడిగా తన నటనతో ప్రతిభతో ఎంతో మంది అభిమానుల్ని సంపాదించుకొని మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కేవలం నటనకే పరిమితం కాకుండా రామ్ చరణ్ మరియు ఆయన సతీమణి ఉపాసన ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అనేక మందికి సహాయ పడుతున్నారన్నారు. రామ్ చరణ్ ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన సినిమాలు ఘనవిజయాలు సాధించాలని కోరుకుంటూ ఫ్యాన్స్ తరుపున అయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ తేజ్ ఫాన్స్ వైస్ ప్రెసిడెంట్ చామకుర శ్రీను, విళ్ల మారుతీ ప్రసాద్ , నిమ్మకాయల చిన్నయ్య నాయుడు, చొడపినిడి శ్రీనివాస్ రాయి దుర్గారావు, ముద్రగడ దుర్గాప్రసాద్, మోకా శివరామకృష్ణ ఆనాల మనోజ్ ,బొబ్బిలి రవి చొడపినిడి సూరిబాబు ,కంఠంశెట్టి శివ,నేదునూరి నాగరాజ్ చిక్కం శివాజీ, అడపా ఆనంద్, ఐడియా మూర్తి, వక్కపట్ల చంద్ర శేఖర్,వాకాడ నాగు , కోటిపల్లి దామోదర్, వలపుశెట్టి కిరణ్, ధరణాల సాయి, మెగా ఫ్యాన్స్ యువత పెద్ద ఎత్తున పాల్గొనీ అభిమానం చాటుకున్నారు.

## అంబేద్కర్ నృత్య నాటిక ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ...



**ఏలేశ్వరం. మార్చి 27. విశ్వం వాయిస్ న్యూస్:** ఏప్రిల్ 9 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ప్రదర్శించే అంబేద్కర్ జీవితం-కృషి నృత్య రూప నాటక ప్రదర్శన జయప్రదం కోరుతూ గోడపత్రికను బుధవారం ఏలూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ ఏప్రిల్ 9న ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే నాటక ప్రదర్శన జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొంగల సత్యనారాయణ ఎంపిటిసి దాడిశెట్టి రాణి, అంబేద్కర్ యూత్ సభ్యులు కే శివ, ఆర్ చంద్రమౌళి, ఎస్ మధు, ఏ వీరబాబు, చంటి, జి అర్జున్, సత్తిబాబు ఉన్నారు.

# టిడిపి విజయం..ఆదిరెడ్డి గెలుపు తథ్యం...

- బూత్ కన్వీనర్ల సమావేశంలో నేతలు పిలుపు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** త్వరలో జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అధికారం... రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ కు విజయం చేకూర్చడమే మనమంతా ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. మెయిన్ రోడ్డులోని హోటల్ జగదీశ్వరిలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ల సమావేశం బుధవారం జరిగింది. నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు తదితర రాష్ట్ర నాయకులు ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎటువంటి రాగద్వేషాలకు వెళ్లకుండా వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పదవులు... హోదాలు అనే మాటలను పక్కనపెట్టి తెలుగుదేశం పార్టీకి విజయం చేకూర్చడానికే సాయశక్తుల కృషి చేయాలన్నారు. ఇంటింటికి ప్రచారం నిర్వహించి అధినాయకత్వం ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వివిధ కమిటీల నాయకులు,పార్లమెంట్ కమిటీ నాయకులు,నగర కమిటీల నాయకులు,అధిక సంఖ్యలో బూత్ కన్వీనర్లు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మరియు మగ్గంలలో వేసవి ప్రత్యేక శిక్షణ

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** స్వర్ణాంధ్ర సేవా సంస్థ లాలాచెరువు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మగ్గం ,టైలరింగ్ కోర్సులలో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల. రాంబాబు తెలిపారు. పైన ఉదహరించిన కోర్సులలో ప్రవేశానికి కనీసం పదవ తరగతి లేదా చదవగలిగే వారికి అవకాశం ఉంటుందన్నారు. ఏప్రిల్ 5 శుక్రవారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి అన్నారు.45 రోజులపాటు జరిగే ఈ ఉచిత శిక్షణలో మెటీరియల్, అలాగే మధ్యాహ్న భోజనం ఉచితంగా అందించడం తో పాటు శిక్షణ అనంతరం ఉత్తీర్ణత పత్రాలను అందిస్తామని రాంబాబు తెలిపారు. కోర్సులో చేరేవారు. ఫోన్ 9849847489, 9490710850 నెంబర్లలో సంప్రదించాలని, లేదా స్వయంగా సంప్రదించాలనుకునే వారు లాలాచెరువు లోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమానికి రావాలని కోరారు.

# అచ్చన్నాయుడుని గజమాలతో సత్కరించిన వాసిరెడ్డి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చన్నాయుడుని మర్యాదపూర్వకంగా తన మిత్ర బృందంతో బుధవారం కాకినాడ రూరల్ మాజీ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు రాష్ట్ర కార్యదర్శిగా నియమితులు అయిన సందర్భంగా ఆయనను కలిసి గజమాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. రాష్ట్ర కార్యదర్శి పదవి రావడం పట్ల జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పెద్దనాపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల...

**ఏలేశ్వరం మార్చి 27 విశ్వం వాయిస్ న్యూస్...** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో వరుపులసుబ్బారావుకు ఘన స్వాగతం పలికిన వైసీపీ నాయకుడు వేగి వీర ప్రభాకర్ అన్ని వర్గాల ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరొక్కసారి ఆశీర్వదించి గెలిపించాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. ఈ మేరకు ఆయన ఏలేశ్వరం మండలం లోని పెద్దనాపల్లి గ్రామంలో వైసీపీ నాయంకుడు



వేగి వీర ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు వైఎస్సార్సీపీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో లబ్దిదారులకు అందజేసిన ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కోడేల నాగేశ్వరరావు,పెంటకోట శ్రీను,కొట్టు దావీదు,వేగి వీరబాబు కోరుమిల్లి దుర్గాప్రసాద్,కోడెల రాంబాబు,కాళ్ల ప్రకాష్,శరకణం గోవిందు,వేగి గోవింద్,నక్కా అప్పన్న,కీర్తి లోవరాజు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధం చేస్తామని మాట తప్పిన జగన్

- ఏ ఆథరైజేషన్ లేని పట్టాలు ఎందుకు భరత్ రామ్
- అవి చిత్తు కాగితాలతో సమానం
- పార్కుల ఎంట్రీఫీజ్లో నీవాటా అందుతోందా
- ఆదిరెడ్డి వాసుపై గెలుపు నీకు కష్టతరమే
- ముందు సుందరీకరణకు అభివృద్ధికి తేడా ఏంటో తెలుసుకో
- మీడియా సమావేశంలో టీడీపి, జనసేన,బీజేపీ మహిళ నాయకురాళ్లు ఫైర్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ కు టీడీపీ... జనసేన... బీజేపీ మహిళ నాయకురాళ్లు చురకలు అంటించారు. ప్రతి పనికి 25 పర్సెంట్ కమీషన్ తీసుకునే భరత్ రామ్ ఎన్నికల కోడ్ వచ్చే ముందు హడావుడిగా శంఖుస్థాపనలు చేసారని మండిపడ్డారు. ఈ మేరకు ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజమండ్రి పార్లమెంట్ తెలుగు మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ మద్యపాన నిషేధం చేశామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ దానిపై వచ్చే ఆదాయంతోనే పాలన సాగించారని ధ్వజమెత్తారు.మహిళల పుస్తెలు తెంపిన ఘనత జగన్ ది అని అన్నారు. అన్ని రకాల ఆర్థిక వనరులతో చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే జగన్ సర్వనాశనం చేశాడని విమర్శించారు. ఇక రాజమండ్రి విషయానికి గాలి వాటంలో ఎంపీ అయిన రీల్ స్టార్ మార్గాని భరత్ రామ్ కమీషన్ లేనిదే ఏ పని చేయడం లేదని ఆరోపించారు. అందుకే ఆయనకు రీల్స్ స్టార్ పేరు పోయి 25 పర్సెంట్ స్టార్ అనే బిరుదును నగర ప్రజలు ఇచ్చారన్నారు. ఒక్కో చీర 150 రూపాయలు విలువ చేసే లక్ష చీరలు నగరంలోని మహిళలకు పంచారని, కేవలం ఓట్ల కోసమేనని ఆరోపించారు. ఈ ఐదేళ్లలో లేని ప్రేమ ఇప్పుడే ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కార్పొరేషన్ నిధులతో రాజమండ్రిలో పనులు చేస్తూ సొంత సొమ్ము ఖర్చు చేస్తున్నట్టు భరత్ బిల్డప్ ఇస్తున్నాడని మండిపడ్డారు.ఉచిత ప్రవేశం ఉన్న పార్కులకు ఎంట్రీ ఫీజ్ పెట్టించిన భరత్ రామ్ కు దానిలోంచి వాటా ఎంత వెళుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల హడావుడిగా పంపిణీ చేసిన 25 వేల పట్టాలన్నీ కూడా బోగస్ అని, వాటిపై ఎలాంటి ముద్రలు లేవన్నారు. ఆ పట్టాలన్ని చెత్త కాగితాలతో సమానమన్నారు. ఆదిరెడ్డి శ్రీనివాస్ పై గెలవడం భరత్ వల్ల కాదన్నారు. 2019 ఎన్నికల్లోనే రాజమండ్రిలో భరత్ కు 28 వేలు మైనస్ రాగా త్వరలో జరగనున్న ఎన్నికల్లో 50 వేలు మైనస్ వస్తుందన్నారు. జనసేన పార్టీ వీర మహిళ కమిటీ నగర కార్యదర్శి ముమ్మిడి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ మచ్చలేని మనిషన్నారు. నిత్యం ప్రజలకు ఏదో సహాయం చేయాలన్న తపనతోనే ఉంటారన్నారు. అటువంటి నాయకుడి పేరు పలికే అర్హత కానీ, స్థాయి కానీ ఎంపీ భరత్ రామ్ కు లేదన్నారు. ఇటీవల చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి పేద విద్యార్థినుల కోసం కలలకు రెక్కలు అనే కొత్త పథకం తీసుకు వచ్చారన్నారు. ఈ పథకం పేద విద్యార్థినులకు చాలా ఉపయోగకరమైనదన్నారు. బీజేపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చినప్పటి తప్పులు చేయడం తప్పితే ప్రజలకు చేసిన మంచి లేదన్నారు. రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి పనిలో కానీ, అమలు జరిగే ప్రతి సంక్షేమ పథకంలో కేంద్రం వాటా ఖచ్చితంగా ఉందన్నారు. కోవిడ్ సమయంలో చేసిన పనులన్నీ కేంద్రం నిధులతోనే అని వివరించారు. ప్రజా వేదిక కూల్చివేతతో రాష్ట్రంలో విధ్వంస్ పాలన ప్రారంభమైందన్నారు. మీడియా సమావేశంలో రాజమండ్రి తెలుగు మహిళ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి మీసాల నాగమణి, నాయకురాలు పాడి లలిత, జనసేన పార్టీ నాయకురాలు ఎ గౌతమి, వి నాగలక్ష్మి, బీజేపీ నాయకురాలు అధికారి లక్ష్మీ పాల్గొన్నారు.

# పోలింగ్ రోజు గైర్హాజరయ్యే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా నోటిఫికేషన్ జారీ చేశారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.**



**అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్** లోక్ సభతో పాటు అసెంబ్లీకి త్వరలో సార్వత్రిక ఎన్ని కలు జరగనున్న నేపథ్యంలో వివిధ అత్యవసర సేవల్లో నిమగ్నమయ్యే 33 శాఖలకు చెందిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకోవచ్చని నోటిఫికేషన్లో స్పష్టం చేశారన్నారు.ఇందు కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించడంతోపాటు పోస్టల్ బ్యాలెట్కు సంబంధించి 12-డి పత్రాలను అందుబాటులో ఉంచు తారన్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కొరకు దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు వారి అర్హతలను పరిశీలిం చి జాబితను రూపొందించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఎప్పుడు వేయాల ని విషయాలను ముందుగా తెలియ జేస్తారన్నారు. ఆ రోజున హాజరై తమ ఓటు హక్కును సద్వినియో గం చేసుకొనవచ్చునన్నారు. ఈ పోస్టల్ బ్యాలెట్ కు మెట్రో రైలు, రైల్వే రవాణా సేవలు, పోలింగ్ రోజు కార్యకలాపాలను కవర్ చేయడానికి ఎన్నికల కమిషన్ ఆమోదంతో అధికారిక లేఖలు జారీ చేయబడిన మీడియా వ్యక్తులు, విద్యుత్ శాఖ, బీఎస్ఎన్ఎల్, పోస్టల్-టెలి గ్రామ్, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, రాష్ట్ర మిల్క్ యూనియన్, మిల్క్ కో-ఆపరేటివ్ సొసైటీలు, ఆరోగ్య శాఖ, ఫుడ్ కార్పొరేషన్ డిపార్ట్మెంట్, విమానయానం, రోడ్డు రవాణా సంస్థ, అగ్నిమాపక సేవలు, ట్రాఫిక్ పోలీస్, అంబులెన్స్ సేవలు, షిప్పింగ్, అగ్ని మాపక శాఖ, జైళ్లు, ఎక్సైజ్, వాటర్ అథారిటీ, ట్రెజరీ సర్వీసెస్, అటవీ శాఖ, సమాచార, ప్రజా సంబంధాల శాఖ, పోలీస్, పౌర రక్షణ-హోంగార్డులు, ఆహార పౌర సరఫరాలు-వినియోగదారుల వ్యవహారాలు, ఇంధన శాఖ, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండి యా, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, డిపార్ట్మెంట్ ఆఫ్ పీడబ్ల్యూడీ, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్స్, విపత్త నిర్వహణ సంస్థ ఉద్యోగులు అర్హులని ఆయన తెలిపారు.

# నరేష్ కుమార్ యాదవ్‌కు సముచిత స్థానం కల్పిస్తాం

- మూడు లక్షల మెజార్టీని పురందేశ్వరికి గిఫ్ట్ గా ఇస్తాం
- బీజేపీలో చేరిన మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ వెల్లడి
- భారీ ర్యాలీగా బిజెపిలో చేరిక
- భాస్కర్ నగర్ నుంచి భారీ ఊరేగింపుగా పార్టీ ఆఫీసుకి చేరిక
- సాదరంగా ఆహ్వానించిన బొమ్ముల దత్తు, పార్టీ ముఖ్య నేతలు
- బొమ్ముల దత్తు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విజయానికి కృషిచేసి, మూడు లక్షల మెజార్టీని గిఫ్ట్ గా ఇస్తామని వైస్సార్సీపీ నగర యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ప్రకటించారు. కుళ్ళు కుతంత్రాలతో నిండిపోయిన వైసిపి నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటీవల వైసీపీకి గుడ్ బై చెప్పిన నరేష్ కుమార్ తన అనుచరులు, మిత్రులు,శ్రేయోభిలాషులతో కల్సి ఊరేగింపుగా బీజేపీ ఆఫీస్ కు చేరుకున్నారు.రాజమండ్రి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొమ్ముల దత్తు తదితరులు సాదర స్వాగతం పలికారు.కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ భారత్ ను విశ్వ గురువుగా నిలపడానికి, సనాతన ధర్మాన్ని విశ్వ వ్యాప్తంగా చాటుతూ అన్ని దేశాల అధినేతలతో కీర్తించబ డుతున్న నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ సాధిస్తున్న పురోగతిని గుర్తించి తన కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి బీజేపీలో చేరుతున్నట్లు చెప్పారు.బైక్ లు,కార్లలో భారీ ర్యాలీగా సీటీఆర్ఐ భాస్కర్ నగర్ ఆంజనేయ స్వామిగుడి నుండి కంబాలచెరువు,మార్కెట్ యార్డ్, రాజా థియేటర్,క్వారీ మార్కెట్ మీదుగా పార్టీ ఆఫీసుకు చేరుకున్నామని తెలిపారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా స్వీకరించి చేస్తామన్నారు. బొమ్ముల దత్తు మాట్లాడుతూ యువకుడు, ఉత్సాహవంతుడు నరేష్ కుమార్ యాదవ్ తన అనుచరులతో బీజేపీలో చేరడం అనందంగా ఉందన్నారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు.పార్టీ కార్యాలయంలో ముఖ్యులతో గురువారం మధ్యాహ్నం జరిగే సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, పార్టీ ఇంచార్జి సిద్ధార్ధ్ సింగ్ , జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజుపాల్గొంటారని ఆయన తెలిపారు.ఈసందర్భంగా పార్టీలో చేరాలని సూచించామని, అయితే మంచిరోజు కావడంతో పార్టీ ఆఫీసుకు వస్తామని చెప్పి, నరేష్ కుమార్ యాదవ్ వచ్చారని దత్తు వివరిస్తూ,సాదరంగా పార్టీలోకిఆహ్వానిస్తున్నామన్నారు.నరేష్ కుమార్ యాదవ్ తో పాటు తిక్కన వీరవెంకట్రావు, తిక్కన వంశి, తిక్కనకృష్ణ, మరుకుర్తి శ్రీను, పంచిగట్ల వీర్రాజు,సాయి,అంకం అయ్యన్న, సాయి,అనిల్, లోకేష్,సాగర్, దుర్గా,నాగలక్ష్మి,వంశి,అనిల్ బద్రి, పిల్లి చిన్న, మిత్రులు బీజేపీలో చేరారు. బిజెపి నాయకులు పరిమి రాధాకృష్ణ,రేలంగి శ్రీదేవి, కె హారిక,కాలెపు సత్యసాయిరాం, బేతిరెడ్డి ఆదిత్య,తదితరులు నరేష్ కుమార్ యాదవ్ బృందానికి అభినందనలు తెలిపారు.

# ఒకే తాటి పై అమలాపురం నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ఒకే తాటి పై అమలాపురం జనసేన రాబోయే ఎన్నికల్లో పొత్తులో భాగంగా అమలాపురం అసెంబ్లీ టికెట్ తెలుగుదేశానికి కేటాయించడంతో జనసేన పార్టీ క్యాడర్లో నైరాస్యం నెలకొంది. ఇటీవల పార్టీ ఇంచార్జి శెట్టిబత్తుల రాజాబాబు వైసీపీ జిల్లా కో-ఆర్డినేటర్ మిథున్ రెడ్డిని కలవడంతో నియోజకవర్గ జనసేనలో మరింత నిరుత్సాహం ఏర్పడింది. ఈ తరుణంలో పార్టీలోని పెద్దలు గత నాలుగు రోజులుగా పార్టీలో ఉన్న రెండు వర్గాలను సమన్వయ పరచడానికి ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ఎవరు ఎన్ని వర్గాలుగా ఉన్నా అందరూ పని చేసింది పార్టీ కోసమే అని ఒకరిని ఒకరు అర్థం చేసుకుని ఇకపై కలిసి పనిచేయాలని ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ ఇరు వర్గాలు ఈరోజు అమలాపురం నియోజకవర్గం వేమవరంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో రానున్న కాలంలో అమలాపురంలో జనసేన పార్టీని ఎలా నడిపించుకోవాలి అనే దానితో పాటు, పొత్తులో భాగంగా మిత్ర పార్టీలైన తెలుగుదేశం, బిజెపిల వద్ద అమలాపురం జనసేన పార్టీ కార్యకర్తల భవిష్యత్తుకై అడగాల్సిన హామీలపై చర్చించారు. వెంటనే ఇక్కడి పరిస్థితులను పార్టీ అధిష్టానానికి తెలియచేసి, తదుపరి ఉమ్మడి అభ్యర్థి యొక్క బలోపేతంపైనా, ఉమ్మడి కార్యాచరణ పైనా మరోసారి సమావేశమై ముందుకు సాగుదామని ఈ సమావేశం తీర్మానం చేసింది. ఈ



కార్యక్రమంలో పెద్దలు సలాది వెంకట రమణ, నల్లా శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల నాగ సతీష్, సీనియర్ నాయకులు కంచిపల్లి అబ్బులు, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, ఇసుక పట్ల రఘు బాబు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, పడాల శ్రీదేవి నానాజీ, లింగోలు పండు, ఆర్.డి.యస్.ప్రసాద్, ఆకుల సూర్యనారాయణ మూర్తి, నల్లా అజయ్, మొయిల శివ, పోలిశెట్టి బాబులు, అడపా ప్రకాష్, హనుమాన్ బుజ్జి, బట్టు పండు, చేట్ల మంగతాయారు, తిక్కా సరస్వతి, కర్రి లక్ష్మి దుర్గ, షరీఫ్, కరీం, షఫీ ఉల్లా, మున్వర్, బాషా, జనసేన ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, మెంబర్లు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా..ఆశీర్వదించండి

- సిటీ ఎమ్మెల్యేగా గెలిపించండి
- నగరంలోని 29వ వార్డులో పర్యటించిన రాజమండ్రి ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక :** రాజమండ్రి నగరాభివృద్ధిని గత టీడీపీ పాలకులు విస్మరించారని, ఎంపీగా నగరాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దానని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారం నగరంలోని 29వ వార్డు శ్యామలాంబ గుడి వీధి వద్ద నుండి వార్డు పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వార్డులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నగరంలో అన్ని వార్డులలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామన్నారు. రాజమండ్రి చరిత్రలో మునుపెన్నడూ ఏ ప్రభుత్వం అందించని విధంగా ఒకే రోజులో 25 వేల కుటుంబాలకు ఇళ్ళ పట్టాలు అందజేసి రికార్డు సృష్టించామన్నారు. ఈ అయిదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఒక్క రాజమండ్రి నగరంలోనే 41 వేల మందికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడమే కాకుండా, ఇళ్ళు కట్టించే కార్యక్రమం చేపట్టామని ఎంపీ తెలిపారు. ప్రతిపక్ష టీడీపీ నేతలు పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వకుండా అడ్డుపడటం, కోర్టులో స్టే ఆర్డర్ తేవడం వల్ల ఇళ్ళ పట్టాలు జారీలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చొరవతో పేదలందరికీ ఇళ్ళ పట్టాలిచ్చామని తెలిపారు. దేవుడి ఆశీస్సులు, ప్రజల మద్దతుతో వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలుపొందగానే ఇళ్ళ పట్టాలిచ్చిన వారందరికీ ఇళ్ళు కట్టించే బాధ్యతను నేనే తీసుకుని లబ్ధిదారులు గృహప్రవేశం చేసుకునే వరకూ ఇంటి పెద్ద కొడుకుగా ఉంటానన్నారు. అంతే కాదు, రోడ్లు, డ్రెయినేజీలు, వీధి లైట్లు, పార్కులు అన్నీ అభివృద్ధి చేస్తానని మాటిచ్చారు. నగరాన్ని మరింత అభివృద్ధి చేసి విశ్వ నగరంగా ప్రపంచ పటంలో మన రాజమండ్రికి ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకు రావాలన్నదే నా సంకల్పం అన్నారు. తన ప్రయత్నానికి నగర వాసులు మనస్ఫూర్తిగా ఆశీర్వదించి, మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎంపీ భరత్ అభ్యర్థించారు.

# తూర్పు కాపు సంఘం నేత వెంకటేశ్వరరావును కలసిన ఎంపీ భరత్,రుడా చైర్మన్ రౌతు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** ప్రముఖ తూర్పు కాపు సంఘ నాయకులు,రంగస్థల కళాకారులు రుంకాని వెంకటేశ్వరరావును బుధవారం స్థానిక 29 వ వార్డు కొత్త పేటలో వారి నివాసంలో రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావులు కలిశారు. స్థానిక 29వ వార్డులో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన్ను కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎంపీ భరత్ గుర్తు చేశారు. రాజమండ్రి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరగా రుంకాని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలిక శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, కురుమిల్లి శాంతి స్వరూప్, లావేటి శ్రీపావని,సేపేని మునీశ్వర్,కురుమిల్లి శ్రీనివాస్, మజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ కుటుంబంతోనే మైనార్టీలకు సముచిత స్థానం: ఎమ్మెల్యే కన్నబాబు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** దివంగత వైఎస్ఆర్ కుటుంబంతోనే మైనార్టీలకు సముచిత స్థానం దక్కిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు అదే బాటలో సీఎం వైఎస్ జగన్ నడుస్తూ అన్ని రంగాల్లోనూ మైనార్టీలు అభివృద్ధి చెంది ఎలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. రమణయ్యపేటలోని వైద్య నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు కరీం భాష ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాల ఇమామ్, మౌసన్, గురువులు, మసీదు పెద్దలు, కమిటీ పెద్దలు, అందరూ కలసి రంజాన్ మాసం సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబును మర్యాదపూర్వకంగా కలిసారు. ఏప్రిల్ 11న రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా మైదానంలో జరిగే రంజాన్ ప్రార్థనలకు, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మాతో పాలు పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ ముస్లింలకు ఎప్పుడూ అండగా ఉంటామని వారికి ఏ కష్టం వచ్చినా మమ్మల్ని సంప్రదిస్తే దాన్ని పరిష్కార దిశగా మేము పూర్తి సహకారం అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మైనార్టీల అభ్యున్నతికి బాటలు వేసిన సీఎం జగన్ ను 2024 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మళ్లీ సీఎం గా జగన్మోహన్ రెడ్డి, ఎంపీగా చలమశెట్టి సునీల్, శాసనసభ్యునిగా కురసాల కన్నబాబు గెలుపు కోసం ప్రార్థన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు మసీదు అధ్యక్షులు లతీఫ్ ఖాన్, షేక్ సందాని, షేక్ బషీర్, ఎండి యాకూబ్, షేక్ ఎంకోజి (చిన్న), ఎండి జాఫర్, షేక్ సత్తార్, ఎస్ ఎస్ వి టి ట్రాన్స్పోర్ట్, ఎస్కే అహమ్మద్ మోహిద్దీన్, రూరల్ మైనారిటీ సెల్ ఎండి వల్లి, పార్లమెంట్ మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కాజా మొహిద్దిన్, అన్సారీ బేగ్, మరియు ముస్లిం మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఓరకంటితోనే

%జబర్దస్త్ కామెడీ షోతో సూపర్ పాపులారిటీ దక్కించుకుంది యాంకర్ అనసూయ. తన అందం, అభినయంతో తనదైన గుర్తింపు సంపాదించుకుంది. తెలుగు ప్రేక్షకుల మనుసుల్లో చెరగని ముద్ర వేసుకుంది. బుల్లితెర యాంకర్ గా కెరీర్ పీక్స్ లో ఉన్న సమయంలో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు వరుస చిత్రాలు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తోంది. అయితే అనసూయ ఏం చేసినా స్పెషల్ గానే ఉంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటోంది అనసూయ. ఎప్పటికప్పుడు పలు విషయాల్లో ట్రెండ్ అవుతూనే ఉంటోంది. తనపై కామెంట్స్ చేసిన వారికి, ట్రోల్స్ చేసిన వారికి గట్టిగా కౌంటర్ ఇస్తుంటుంది. అసభ్యకరంగా మాట్లాడితే ఘాటుగా రియాక్ట్ అవుతుంటోంది. ఎవరు ఎలా ఉన్నా, తాను మాత్రం తగ్గేదేలే అంటూ ఒకానొక సందర్భంలో ఫైర్ అయింది. అలా తరచూ వార్తల్లో నిలుస్తూనే ఉంటోంది. సినిమాలతో సందడి చేస్తూనే సోషల్ మీడియాలో కూడా ఓ రేంజ్ లో అలరిస్తోంది అనసూయ. మోడ్రన్ అండ్ శారీ ఫోటో షుట్స్ తో ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. కుర్రకారును మైకం తెప్పిస్తోంది. పొట్టి డ్రెస్సులతో పాటు మోడ్రన్ ఔట్ ఫిట్స్ లో గ్లామర్ షో చేస్తుంటోంది. తాజాగా ఆరెంజ్ కలర్ చీరకట్టులో పద్ధతిగా కనిపిస్తూనే నెట్టింట సెగలు పుట్టిస్తోంది అనసూయ. తన చురకత్తి లాంటి చూపులతో నెటిజన్లను తెగ ఎట్రాక్ట్ చేస్తోంది. బ్లూ కలర్ గ్లాసెస్ తో కవ్విస్తున్న అనసూయ లుక్స్ వేరే లెవల్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. క్యాప్షన్ అదిరిపోయిందని చెబుతున్నారు. లాస్ట్ పిక్ లో టేబుల్ పై కూర్చున్న అనసూయను లేడీ బాస్ తో పోల్చుతున్నారు. రౌడీ బేబీలా ఉన్నారంటూ పొగిడేస్తున్నారు. తమ కామెంట్లతో బ్యూటీని ఇంకాస్త ఎంకరేజ్ చేస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా అనసూయ కొత్త పిక్సే కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అనసూయ చేతి నిండా సినిమాలతో బిజీ బిజీగా గడుపుతోంది. అల్లు అర్జున్ పుష్ప-2లో లీడ్ రోల్ పోషిస్తోంది. దీంతో పాటు పలు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో కూడా యాక్ట్ చేస్తోంది. అనసూయ కాల్ షీట్స్ కోసం దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నారట. ఇటీవల రిలీజైన రజాకార్ సినిమాలో కూడా కనిపించింది అనసూయ. మరి వరుస చిత్రాలతో ఈ బ్యూటీ ఎలాంటి హిట్లు కొడుతుందో వేచి చూడాలి.



## వింత డ్రస్‌లో

# మిల్కీ బ్యూటీ

%వరుసగా కథానాయికలు వధువులుగా మారుతున్నారు. నచ్చినవాడిని పెళ్లాడేస్తున్నారు. కానీ చాలా కాలంగా తమన్నా పెళ్లి గురించి అడిగితే దాటవేస్తోంది. ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. తన ప్రియుడు విజయ్ వర్మతో డేట్ గురించి మాత్రమే మాట్లాడుతోంది కానీ, పెళ్లి గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. చూస్తుంటే ఇక తమన్నాకు కూడా లగ్గం పెట్టే సమయం ఆసన్నమైందని నెటిజనుల్లో గుసగుస ఆగడం లేదు. అయితే ఇంతలోనే ఒక సడెన్ ట్విస్ట్. తమన్నా వధువుగా మారింది. బ్రైడల్ దుస్తుల్లో ఫోటోషుట్ లో పాల్గొంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో దుమారం రేపుతున్నాయి. అయితే తమన్నా నిజంగానే పెళ్లికూతురు అవుతోందా? అంటూ అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమన్నా పెళ్లికూతురు అయిన మాట నిజమే కానీ, ఇది కేవలం డిజైనర్ షో కోసం మాత్రమే. ఇది కేవలం ఒక అందమైన డిజైనర్ ఫోటోషుట్. ప్రఖ్యాత డిజైనర్ రాహుల్ మిశ్రా రూపొందించిన బ్రైడల్ డిజైనర్ దుస్తుల్లో తమన్నా ముగ్ధ మనోహర రూపం కట్టి పడేస్తోంది. రకరకాల డిజైనర్ దుస్తుల్లో తమన్నా వధువు అవతార్ మతులు చెడగొడుతోంది. ఇందులో ఒక ఫోటోగ్రాఫ్ లో తమన్నా మత్స్యకన్య అవతారంలోను కనిపించింది. ఈ లుక్ నిజంగా స్టన్నింగ్. నేలమీదికి జాలువారుతూ పొడవాటి డిజైనర్ లెహంగాలో తమన్నా విరహాన్ని ప్రదర్శిస్తున్న మరో ఫోటోగ్రాఫ్ కూడా వేడి పెంచుతోంది. వీటికి భిన్నంగా బుట్ట బొమ్మ అవతారంలో భారీతనం నిండిన డిజైనర్ ఫ్లోరల్ టాప్ లోను తమన్నా ఎంతో అందంగా కనిపించింది. ఈ ఫోటోషుట్ లో తమన్నా బెస్ట్ గెటప్స్ యూత్ ని ఆకర్షిస్తున్నాయి.

# సెమీస్‌కు బొప్పన్న జోడి

## మియామి ఓపెన్ టోర్నీ



న్యూయార్క్: ప్రతిష్ఠాత్మక మియామి ఓపెన్‌లో భారత స్టార్ ఆటగాడు రోహన్ బపన్నామాథ్యూ ఎబ్డెన్ జోడి సంచలన విజయాలతో సెమీస్‌లోకి దూసుకెళ్లారు. మంగళవారం రాత్రి జరిగిన క్వార్టర్‌ఫైనల్లో బపన్న ద్వయం సీబ్ వీర్‌బీక్, జాన్ పాట్రిక్ స్మిత్‌ను చిత్తు చే శారు. హెూరాహెూరాగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత జంట 3-6, 7-6, 10-7తో మ్యాచ్ ముగించి సెమీస్‌లో అడుగుపెట్టారు. ఫైనల్ బెర్తుకోసం జరిగే పోరులో ఈ జంట.. గ్రానొల్లెర్స్, జెబల్లోస్ లేదా గ్లాస్‌పూల్, రోజర్ జోడీని ఢకొట్టనుంది. 44ఏళ్ల బప్పన జోడీ ఏటిపి ర్యాంకింగ్స్‌లో 2వ స్థానంలో ఈ టోర్నమెంట్‌లో టాప్ ర్యాంక్ లభించింది. ఈ టోర్నీలో టాప్-10 ర్యాంకింగ్స్‌లో ఉన్న ఆటగాళ్లకు నేరుగా ప్రధాన టోర్నీలో ఆడేందుకు బెర్త్ దక్కనుంది. ఈ ఏడాది జరిగే జులై-ఆగస్టులో పారిస్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించాలంటే జూన్ 10నాటికి టాప్-10 ర్యాంకింగ్స్‌లో నిలిస్తే చాలు. ఈ ఏడాది జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గి బోపన్నజోడీ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. 43ఏళ్ల వయసులో ట్రోఫీ గెలిచిన బోపన్న భారత్‌కు మూడో గ్రాండ్‌స్లామ్ సాధించి పెట్టాడు. నిరుడు నుంచి బపన్న-మథ్యూ జోడీ అద్భుత విజయాలు సాధిస్తూ వస్తోంది. డబ్ల్యూటిఎ ర్యాంకింగ్స్‌లో బోపన్న, మాథ్యూస్‌లు ప్రస్తుతం రెండో స్థానంలో కొనసాగుతున్నారు.

# గుజరాత్ కెప్టెన్ శుభమన్ గిల్‌కు జరిమానా



ముంబయి: గుజరాత్ టైటాన్స్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు భారీగా జరిమానా విధించారు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా రూ.12లక్షల జరిమానా విధించినట్లు ఐపిఎల్ నిర్వాహకులు బుధవారం ప్రకటనలో వెల్లడించారు. మినిమమ్ ఓవర్ రేటుకు సంబంధించిన ఐపిఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం గుజరాత్ టైటాన్స్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న గిల్‌కు జరిమానా విధించినట్లు, అయితే, సీజన్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా ఎదుర్కొన్న తొలి కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. ఇదిలా ఉండగా.. ఐపిఎల్ 2024లో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో గుజరాత్ టైటాన్స్ జట్టు మంగళవారం చైన్నైతో జరిగిన మ్యాచ్‌లో 63పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే.

# ఇరగదీసిన సన్ రైజర్స్..!

- **ఉప్పల్ స్టేడియంలో ముంబైపై 31 పరుగులు తేడాతో గెలుపు**
- **తొలుత 20 ఓవర్లలో 3 వికెట్లకు 277 పరుగులు చేసిన సన్ రైజర్స్**
- **ఛేదనలో 20 ఓవర్లలో 5 వికెట్లకు 246 పరుగులు చేసిన ముంబయి**
- **బౌలింగ్, కెప్టెన్సీతో ఆకట్టుకున్న కమిన్స్**



హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో రికార్డులు హెూరెత్తాయి. ముంబై ఇండియన్స్ తో జరిగిన థ్రిల్లింగ్ మ్యాచ్ లో ను సన్ రైజర్స్ చెలరేగింది. టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధిక స్కోరు, అత్యధిక సిక్స్‌లు నమోదు చేసింది. ఈ మ్యాచ్ లో సన్ రైజర్స్ 31 పరుగులతో గెలిచింది. ఉప్పల్ స్టేడియంలో పరుగుల సునామీలో మునిగిపోయింది. సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ మ్యాచ్ లో ఏకంగా 523 పరుగులు నమోదయ్యాయి. మొత్తంగా 38 సిక్స్ లు బాదారు. ఈ రికార్డుల మ్యాచ్ లో సన్ రైజర్స్ 31 పరుగులతో గెలిచి ఐపీఎల్ 2024లో బోణీ చేసింది. తొలి మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతుల్లో ఓడినా.. సొంతగడ్డపై జరిగిన తొలి మ్యాచ్ లోనే కళ్లు చెదిరే విజయం సాధించారు.

పోరాడిన ముంబై ఇండియన్స్ కళ్ల ముందు 278 పరుగుల భారీ లక్ష్యం కనిపిస్తున్నా ముంబై ఇండియన్స్ వెనకడుగు వేయలేదు. చివరి వరకూ పోరాడుతూనే ఉంది. చివరికి 20 ఓవర్లలో 5 వికెట్లకు 246 పరుగులు చేయడం విశేషం. ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్ లో తిలక్ వర్మ 34 బంతుల్లోనే 64 రన్స్ చేశాడు. చివర్లో టిమ్ డేవిడ్ కూడా 22 బంతుల్లో 42 పరుగులతో వణికించాడు. ఓపెనర్లు రోహిత్ శర్మ (12 బంతుల్లో 26), ఇషాన్ కిషన్ (13 బంతుల్లో 34) కళ్లు చెదిరే ఆరంభం ఇవ్వగా.. మిడిలార్డర్ బ్యాటర్లు చివరి వరకూ పోరాడారు. అయితే కొండంత లక్ష్యానికి ముంబై 31 పరుగుల దూరంలో నిలిచిపోయింది.

సన్ రైజర్స్ బౌలర్లలో కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ముంబై బ్యాటర్లను కట్టడి చేశాడు. అతడు 4 ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. భువనేశ్వర్ కుమార్, జైదేవ్ ఉనద్కట్, షాబాజ్ అహ్మద్ భారీగా పరుగులు ఇచ్చినా.. చివరికి ముంబైని కలిసికట్టుగా కట్టడి చేయడంలో విజయవంతమయ్యారు. ముంబై ఇన్నింగ్స్ లో 20 సిక్స్ లు ఉన్నాయి. అంతకు ముందు సన్ రైజర్స్ 18 సిక్స్ లు బాదారు.

### రికార్డుల హెూరు..

ఉప్పల్ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో నిలిచిపోతుందనడంలో సందేహం లేదు. టీ20 క్రికెట్ చరిత్రలో ఒక మ్యాచ్ లో అత్యధిక పరుగులు (523), అత్యధిక సిక్స్ లు (38) నమోదైన మ్యాచ్ ఇదే. ఐపీఎల్ చరిత్రలో ఒక మ్యాచ్ లో 500 స్కోరు దాటడం కూడా ఇదే తొలిసారి. సన్ రైజర్స్ హైదరాబాద్ 277 పరుగులతో లీగ్ చరిత్రలో అత్యధిక స్కోరు నమోదు చేయగా.. ముంబై ఇండియన్స్ దానిని చేజ్ చేసినంత పని చేసి చివరికి 246 రన్స్ దగ్గర ఆగిపోయింది.

అంతకుముందు సన్ రైజర్స్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. హెన్రిచ్ క్లాసెన్ కేవలం 34 బంతుల్లో 80, అభిషేక్ శర్మ 23 బంతుల్లో 63, ట్రావిస్ హెడ్ 24 బంతుల్లో 62 రన్స్ చేశారు. అభిషేక్ శర్మ కేవలం 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి.. సన్ రైజర్స్ తరఫున ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డును క్రియేట్ చేశాడు.

అంతకు కొన్ని నిమిషాల ముందు 18 బంతుల్లో హాఫ్ సెంచరీతో.. ట్రావిస్ హెడ్ క్రియేట్ చేసిన రికార్డును అభిషేక్ బ్రేక్ చేశాడు. మొత్తంగా సన్ రైజర్స్ ఇన్నింగ్స్ లో 18 సిక్స్ లు నమోదు కావడం విశేషం. ఇక 19 ఫోర్లు కూడా ఉన్నాయి. మొత్తంగా ఫోర్లు, సిక్స్ ల రూపంలోనే సన్ రైజర్స్ 184 పరుగులు చేసింది.



విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com